TG/TEL/25/A3731

# నిజం
దృష్టి తెలుగు న్యూస్

WANTED
రిపోర్టర్లు కావలెను
నిజం దృష్టి తెలుగు న్యూస్
దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని అన్ని జిల్లా కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు రాయగల సామర్థ్యం ఉండాలి, అనుభవం గల వారికి ప్రాదాన్యత ఇవ్వబడును.
సెల్: 9247842354

హైదరాబాద్ | ఎడిటర్: వరుదు సుజాత | సంపుటి:-1 | సంచిక:-90 | పేజీలు:-4 | ఆదివారం 08-03-2026 | వెల: 2-00

SIMULTANEOUSLY PRINTED AT ADHILABAD I HYDERABAD |NALGONDA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | WARANGAL | MANGALAGIRI | NELLORE | NIZAMABAD | ANANTAPUR | GUNTUR| KADAPA | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM

## ఇకనైనా ఆ పని చేయండి..లేదంటే ప్రాణాలు పోతాయ్ !

- ఇరాన్ దేశానికి మరో స్ట్రాంగ్ వార్నింగ్ పంపాడు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్. ఇకనైనా ఆయుధాలు వదలాలని కోరారు.
- ఇరాన్ లో ఉన్న సైన్యం, IRGC, పోలీసులు ఆయుధాలు వెంటనే వదిలేయాలని పిలుపునిచ్చారు ట్రంప్.



ఇరాన్ దేశానికి మరో స్ట్రాంగ్ వార్నింగ్ పంపాడు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్. ఇకనైనా ఆయుధాలు వదలాలని కోరారు. ఇరాన్ లో ఉన్న సైన్యం, మిగతా 2లో

## అమెరికా, ఇజ్రాయెల్‌తో పాటు ఆ దేశాల నౌకలపై కూడా దాడులు చేస్తాం

- హోర్ముజ్ జలసంధిని మూసివేసినట్లు ఇదివరకే ప్రకటించిన ఇరాన్
- అమెరికా, ఇజ్రాయెల్, మిత్రదేశాల నౌకలు వస్తే లక్ష్యంగా చేసుకుంటామని స్పష్టీకరణ
- యుద్ధ సమయంలో హోర్ముజ్‌ను నియంత్రించే హక్కు తమకు ఉందని వెల్లడి




అమెరికా, ఇజ్రాయెల్, యూరప్‌తో పాటు వాటికి మద్దతు పలికే దేశాల నౌకలపై కూడా దాడులు చేస్తామని ఇరాన్ హెచ్చరికలు జారీ చేసింది. మిగతా 2లో

### ఇక్కడి ప్రజలు అంత
## ఖర్చు పెట్టే స్థితిలో లేరు

ఏపీలో డిస్నీ ల్యాండ్ తరహా ప్రాజెక్టులు..
అసెంబ్లీలో ప్రకటించిన పర్యాటక శాఖ మంత్రి
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2024లో అధికారంలోకి వచ్చిన ఎన్డీయే ప్రభుత్వం పర్యాటక రంగంపై ప్రత్యేక దృష్టి సారించింది. పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ బాధ్యతలు చేపట్టి.. రాష్ట్రంలో అనేక ప్రాంతాలను అభివృద్ధి చేస్తున్నారు.




ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2024లో అధికారంలోకి వచ్చిన ఎన్డీయే ప్రభుత్వం పర్యాటక రంగంపై ప్రత్యేక దృష్టి సారించింది. పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ బాధ్యతలు చేపట్టి..రాష్ట్రంలో అనేక ప్రాంతాలను అభివృద్ధి చేస్తున్నారు. ఈ క్రమంలోనే అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లేందుకు మిగతా 2లో

- ★ గత పాలకుల విధ్వంసం నుంచి ఏపీ పునర్నిర్మాణం జరుగుతోందని ఉద్ఘాటన
- ★ సభలో లేకుండా పారిపోయిన పార్టీ ప్రతిపక్షం హోదా కోసం డిమాండ్ చేస్తోందని ఎద్దేవా
- ★ ఆర్థిక ఇబ్బందులున్నా సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేశామన్న సీఎం
- ★ గడచిన పదిహేను రోజులుగా ఆంధ్రప్రదేశ్ శాసనసభ వేదికగా కేవలం చట్టాలు చేయడం మాత్రమే కాకుండా, రాష్ట్రంలోని ఐదు కోట్ల మంది ప్రజల భవిష్యత్తుకు భరోసా ఇచ్చేలా అర్థవంతమైన చర్చలు జరిగాయని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.
- ★ అసెంబ్లీ సమావేశాల ముగింపు సందర్భంగా సభలో ఆయన ప్రసంగిస్తూ.. ప్రత్యర్థి పార్టీ సభకు గైర్హాజరై ప్రజా సమస్యలను గాలికొదిలేసినప్పటికీ, తాము మాత్రం ప్రజల ఆకాంక్షలే అజెండాగా ముందుకు సాగామని తెలిపారు.
- ★ భావితరాల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని కీలక నిర్ణయాలు తీసుకున్నామన్నారు.

### 13 ఏళ్ల లోపు వారికి సోషల్
## మీడియా బ్యాన్


**చిన్న పిలలపై సోషల్ మీడియా తీవ్ర ప్రభావం**

**విపక్షం లేకున్నా ఐదు కోట్ల ప్రజల కోసమే చర్చలు**

**15 రోజుల పాటు అసెంబ్లీలో చర్చలు జరిపాం**

**ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తామనడం సరికాదు**

ప్రస్తుతం రాష్ట్రంలో ఎన్డీయే కూటమి పక్షాలన్నీ పూర్తి సఖ్యతతో ఉన్నాయని, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ప్రధాని నరేంద్ర మోదీ సంపూర్ణ సహకారంతో రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్నామని వివరించారు.



గడచిన పదిహేను రోజులుగా ఆంధ్రప్రదేశ్ శాసనసభ వేదికగా కేవలం చట్టాలు చేయడం మాత్రమే కాకుండా, రాష్ట్రంలోని ఐదు కోట్ల మంది ప్రజల భవిష్యత్తుకు భరోసా ఇచ్చేలా అర్థవంతమైన చర్చలు జరిగాయని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. అసెంబ్లీ సమావేశాల ముగింపు సందర్భంగా సభలో ఆయన ప్రసంగిస్తూ.. ప్రత్యర్థి పార్టీ సభకు గైర్హాజరై ప్రజా సమస్యలను గాలికొదిలేసినప్పటికీ, తాము మాత్రం ప్రజల ఆకాంక్షలే అజెండాగా ముందుకు సాగామని తెలిపారు. మిగతా 2లో

### పోలవరంలో
## బాబు అవే తప్పులు



- ❄ నిబంధనలకు విరుద్ధంగా ప్రధాన డ్యాం పనులు
- ❄ సాంకేతిక లోపాలను సీడబ్ల్యూసీ ఎత్తిచూపడమే నిదర్శనం
- ❄ గతంలో కాఫర్ డ్యాంలు నిర్మించకుండా డయాఫ్రం వాల్ వేయడం వల్ల అది కోతకు గురై దెబ్బతింది
- ❄ ఇప్పుడు కొత్త డయాఫ్రం వాల్ నిర్మాణానికి రూ.3 వేల కోట్ల వ్యయం

ఆంధ్రప్రదేశ్‌కు జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టులో ప్రధాన(ఎర్త్ కమ్ రాక్ ఫిల్) డ్యాం పనులను నిబంధనలకు విరుద్ధంగా చేస్తున్నారంటూ మాజీ ఎంపీ ఉండవల్లి మిగతా 2లో

### బొత్స ఆరోగ్యంగా హౌస్‌కు
## రావడం సంతోషకరం

**హృదయపూర్వక అభినందనలు చిట్టితల్లులు: మంత్రి లోకేశ్**

తిరుపతి జిల్లాలోని వెంకటగిరి జెడ్పీ హైస్కూల్ గర్ల్స్ హైస్కూల్ విద్యార్థినుల నిజాయితీని కొనియాడారు మంత్రి నారా లోకేశ్ చిన్న వయస్సులోనే విద్యార్థినిల నీతివంతమైన ప్రవర్తన ఆదర్శనీయమని ప్రశంసించారు.

విద్యార్థినిల నిజాయితీ విద్యాశాఖ గౌరవాన్ని మరింత ఇనుమడింపజేసిందన్నారు.

'నిజాయితీలో మా పిల్లలు బంగారం' అని మంత్రి లోకేశ్ అన్నారు.



తిరుపతి జిల్లాలోని వెంకటగిరి జెడ్పీ హైస్కూల్ గర్ల్స్ హైస్కూల్ విద్యార్థినుల నిజాయితీని కొనియాడారు మంత్రి నారా లోకేశ్ చిన్న వయస్సులోనే మిగతా 2లో

### ప్రజలకు మంచి చేయండి.. లేదా
## రాజీనామా చేసి ఇంట్లో కూర్చోండి'

**కూటమి నేతలు దిగజారిపోయి మాట్లాడుతున్నారు**


తిరుమల తిరుపతి దేవస్థాన లడ్డూలో జంతు కొవ్వు కలవలేదని కేంద్ర దర్యాప్తు బృందం (సీబీఐ) ఇచ్చిన రిపోర్ట్ ఆధారంగా సుప్రీంకోర్టు తెలిపిందని మాజీ మంత్రి రోజా అన్నారు

దేవుడిని రాజకీయాల్లోకి లాగొద్దని చెప్పిన తర్వాత కూడా సీఎం, డిప్యూటీ సీఎం, చివరికి హోం మంత్రి కూడా దిగజారి మాట్లాడుతున్నారని చెప్పారు



తిరుమల తిరుపతి దేవస్థాన లడ్డూలో జంతు కొవ్వు కలవలేదని కేంద్ర దర్యాప్తు బృందం (సీబీఐ) ఇచ్చిన రిపోర్ట్ ఆధారంగా సుప్రీంకోర్టు తెలిపిందని మిగతా 2లో

## ఈ పథకం ద్వారా 511 మంది కాపులకు లబ్ధి కలిగింది



- ⌘ కాపుల అభివృద్ధి చంద్రబాబుతోనే...
- ⌘ కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ఘనత సీఎం చంద్రబాబుదేనని, ఆయన హయాంలోనే కాపులకు మేలు కలిగేలా పథకాలు అమలవుతున్నాయని బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖామాత్యులు ఎస్.సవిత స్పష్టం చేశారు.
- ⌘ ఏపీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా శుక్రవారం శాసనమండలిలో ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఆమె స్పందిస్తూ, కాపుల సంక్షేమానికి ఏటా బడ్జెట్ లో అధిక ప్రాధాన్యమిస్తున్నామన్నారు.

అమరావతి : కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ఘనత సీఎం చంద్రబాబుదేనని, మిగతా 2లో

## సంఖ్యాబలం లేదు.. ఆయనపై అవిశ్వాసం ఎలా పెడతారు



- ▶▶ శాసనమండలి చైర్మన్ మోషేన్ రాజు పై అవిశ్వాసం పెట్టాలన్న టీడీపీ ఎమ్మెల్సీల వ్యాఖ్యలపై మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ స్పందించారు.
- ▶▶ ఏపీ అసెంబ్లీ లో నిర్వహించిన చిట్ చాట్‌లో ఆయన మాట్లాడుతూ అసలు సంఖ్యాబలం లేకుండా మండలి చైర్మన్‌పై అవిశ్వాసం ఎలా పెడతారని బొత్స ప్రశ్నించారు.

శాసనమండలి చైర్మన్ మోషేన్ రాజు పై అవిశ్వాసం పెట్టాలన్న టీడీపీ ఎమ్మెల్సీల వ్యాఖ్యలపై మాజీ మంత్రి, మిగతా 2లో

- తాజా బడ్జెట్ 5 కోట్ల ఆంధ్రుల ఆకాంక్షలకు ప్రతిరూపమన్న పవన్
- కూటమిలో పార్టీలు వేరువేరు సమూహాల నుంచి వచ్చాయి.
- వైసీపీ హయాంలో విద్యుత్ సంస్థలు రూ. 1.29 లక్షల కోట్ల నష్టాల్లో కూరుకుపోయాయని వెల్లడి
- 11 మంది ఉన్నా 1100 మంది లాగా మాట్లాడుతున్నారు.. వైసీపీపై పవన్ కల్యాణ్ సెటైర్లు
- ఆంధ్రప్రదేశ్ శాసనసభలో బడ్జెట్, ద్రవ్య వినిమయ బిల్లుపై జరిగిన చర్చలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రసంగిస్తూ గత వైసీపీ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు.
- జగన్ పాలనలో జరిగిన 'ఆర్థిక విధ్వంసం' కారణంగా రాష్ట్రం దాదాపు 30 ఏళ్లు వెనక్కి వెళ్లిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

### జగన్ హయాంలో ఆర్థిక విధ్వంసం వల్ల రాష్ట్రం
## 30 ఏళ్లు వెనక్కి వెళ్లింది

**అసెంబ్లీలో బడ్జెట్, ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చ**

**15 ఏళ్లు రాష్ట్రం కోసం కలిసి పాటుపడదాం**

**మనం ఎందుకో చేసింది చెప్పుకోలేకపోతున్నాం.**

**కూటమిలో పార్టీలు కలిసికట్టుగా ఉండాలి.**



ఆంధ్రప్రదేశ్ శాసనసభలో బడ్జెట్, ద్రవ్య వినిమయ బిల్లుపై జరిగిన చర్చలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రసంగిస్తూ గత వైసీపీ ప్రభుత్వం పై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పి ంచారు. జగన్ పాలనలో జరిగిన 'ఆర్థిక విధ్వంసం' కారణంగా రాష్ట్రం దాదాపు 30 ఏళ్లు వెనక్కి వెళ్లిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

మిగతా 2లో

### ఉపాధి హామీ చట్టం ఇక మీద
## కాంట్రాక్టర్ల చేతిలోకి వెళ్తుంది



- ❖ ఉపాధి హామీ పథకాన్ని చంపేశారు
- ❖ కరువు పని దండుగ అనే స్థితికి తెచ్చారు .
- ❖ మన్రేగా 100 రోజుల పని కల్పించే చట్టం .
- ❖ కరువు పనిని పూర్తిగా భ్రష్టు పట్టించారు .

కృష్ణా జిల్లాలో కొనసాగుతున్న APCC చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి. MGN-REGA పరిరక్షణ యాత్ర గుడివాడ నియోజకవర్గం కవతవరం గ్రామంలో మన్రేగా పునరుద్ధరణకై రచ్చబండ .కవుతవరం గ్రామంలో మంచినీళ్లు కూడా లేవని రచ్చబండ దృష్టికి తీసుకొచ్చిన గ్రామస్థులు గ్రామస్థుల ఎదుటే కృష్ణా జిల్లా కలెక్టర్ తో ఫోన్ లో మిగతా 2లో

# ఇకనైనా ఆ పని చేయండి.. లేదంటే ప్రాణాలు పోతాయ్ !

IRGC, పోలీసులు ఆయుధాలు వెంటనే వదిలేయాలని పిలుపునిచ్చారు ట్రంప్.ఇందులో భాగంగానే మరొక్క ఛాన్స్ ఇస్తున్నానని వెల్లడించారు. పోరాటంతో ప్రాణాలు పోవడం తప్ప.. ఏమి మిగలదని సూచించారు. ఇరాన్ ప్రజలకు సహకరించాల్సిన సమయం వచ్చిందని స్పష్టం చేశారు. ఇప్పుడు లొంగిపోతే ప్రాణాలకు ఎలాంటి హాని ఉండబోదని హామీ ఇచ్చారు ట్రంప్.లేదంటే చావు తప్పదని స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. అలాగే ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఇరాన్ దౌత్య వేత్తలు తమను శరణు కోరి నూతన నిర్మాణానికి సహకరించాలని ట్రంప్ కోరారు. అటు ఇరాన్ సుప్రీం లీడర్ ఎంపిక విషయంలో కూడా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు ట్రంప్. ఇరాన్ సుప్రీం లీడర్ ఎంపిక విషయంలో తాను ఇన్వాల్వ్ అవుతానని కీలక వ్యాఖ్యలు చేశారు. ఖమేనీ కొడుకు మోజ్తాబా సుప్రీం లీడర్ అయ్యే అవకాశం ఉందని... దాన్ని అస్సలు అంగీకరించబోనని స్పష్టం చేశారు. శాంతి, సామరస్యం తీసుకువచ్చే వ్యక్తి ఇరాన్ సుప్రీం కావాలని వెల్లడించారు.

## అమెరికా, ఇజ్రాయెల్‌తో పాటు ఆ దేశాల నౌకలపై కూడా దాడులు చేస్తాం

ఇజ్రాయెల్, అమెరికా తమ దేశంపై దాడులు చేస్తున్న నేపథ్యంలో హోర్ముజ్ జలసంధిని మూసివేసినట్లు ఇరాన్ ఇప్పటికే ప్రకటించింది. దీనితో ఈ జలసంధికి ఇరువైపుల వేలాది నౌకలు నిలిచిపోయాయి. శ్రీలంక సమీపంలో ఇరాన్ యుద్ధ నౌకపై అమెరికా దాడి చేయడంతో అమెరికా ట్యాంకర్ లక్ష్యంగా ఇరాన్ దాడికి పాల్పడింది.తాజాగా, ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్జీసీ) ఇజ్రాయెల్, అమెరికాతో పాటు వారికి మద్దతు పలికే దేశాలను కూడా హెచ్చరించింది. ఆ దేశాలకు చెందిన నౌకలను హోర్ముజ్ జలసంధి మీదుగా అనుమతించేది లేదని స్పష్టం చేసింది. హెచ్చరికలను బేఖాతరు చేస్తే ఆ నౌకలు లక్ష్యంగా దాడులు చేస్తామని తెలిపింది. అంతర్జాతీయ చట్టం, సంబంధిత తీర్మానాలకు అనుగుణంగా యుద్ధ సమయంలో హోర్ముజ్‌ను నియంత్రించే హక్కు తమకు ఉందని తెలిపింది.ఈ క్రమంలో అమెరికా, ఇజ్రాయెల్, యూరప్‌తో పాటు వాటికి మద్దతిచ్చే దేశాల నౌకలను కూడా లక్ష్యంగా చేసుకుంటామని ఇరాన్ తెలిపింది. చైనా జెండాలు ఉన్న నౌకలను అనుమతిస్తామని ఇరాన్ ఇప్పటికే స్పష్టం చేసింది. గల్ఫ్ దేశాల నుంచి భారత్, చైనా వంటి దేశాలకు హోర్ముజ్ జలసంధి మీదుగా చమురుతో పాటు పలు ఉత్పత్తులు రవాణా అవుతాయి.

## పోలవరంలో బాబు అవే తప్పులు

అరుణ్‌కుమార్ తీవ్రంగా ఆక్షేపించారు. ప్రధాన డ్యాం గ్యాప్--2లో చేస్తున్న పనుల్లో సాంకేతిక లోపాలపై సీడబ్ల్యూసీ(కేంద్ర జలసంఘం) అభ్యంతరాలు వ్యక్తం చేయడం దీనికి నిదర్శనమన్నారు. తక్షణమే సాంకేతిక లోపాలను సరిదిద్ది సీడబ్ల్యూసీ డిజైన్‌లు, మార్గదర్శకాల మేరకు ప్రాజెక్టు పనులు చేపట్టాలని సీఎం చంద్రబాబుకు ఉండవల్లి గురువారం లేఖ రాశారు.ఈ లేఖను డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేశ్, జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు, మంత్రి కందుల దుర్గేష్ లకు కూడా పంపారు. గతంలో ఎగువ, దిగువ కాఫర్ డ్యాంలను పూర్తి చేసి, గోదావరి ప్రవాహాన్ని మళ్లించాల్సి ఉండగా, ఆ పనులు చేయకుండా డయాఫ్రం వాల్ నిర్మించడంతో వరద ఉద్ధృతికి అది కోతకు గురై దెబ్బతిందని, ప్రధాన డ్యాం నిర్మాణ ప్రాంతం కోతకు గురై విధ్వంసం చోటుచేసుకుందని ఉండవల్లి ఆవేదన వ్యక్తం చేశారు.దానివల్లే ఇప్పుడు కొత్త డయాఫ్రం వాల్ నిర్మించడానికి, ప్రధాన డ్యాం నిర్మాణ ప్రాంతాన్ని యథాస్థితికి తెచ్చే పనులుకు రూ.3 వేల కోట్లు ఖర్చు చేయాల్సి వస్తోందని మొత్తుకున్నారు. ఆ మేరకు ప్రజాధనం వృథా అయిందంటూ ఎత్తిచూపారు. ఆ తప్పుల నుంచి గుణపాఠాలు నేర్చుకోవాల్సిందిపోయి చంద్రబాబు ప్రభుత్వం మళ్లీ అవే తప్పులను చేస్తోందంటూ దుయ్యబట్టారు. సాంకేతిక లోపాలను సరిదిద్దకుండా ప్రాజెక్టును పూర్తి?తచేస్తే భవిష్యత్తులో ఏదైనా ప్రమాదం వాటిల్లితే దిగువ ప్రాంతాల్లో భారీ ఎత్తున ప్రాణ, ఆస్తి నష్టం వాటిల్లుతుందని సీఎం చంద్రబాబును హెచ్చరించారు. పోలవరం ప్రాజెక్టు పనులను జనవరి 19, 20, 21 తేదీల్లో నిపుణుల కమిటీ, పలు సాంకేతిక సంస్థలు, ఆఫ్రి వంటి అంతర్జాతీయ కన్సల్టెన్సీ ప్రతినిధులతో సీడబ్ల్యూసీ అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఆ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ప్రాజెక్టు పనులపై పలు అభ్యంతరాలు లేవనెత్తారు. ఈ సమావేశం మినిట్స్‌ను జనవరి 30న లేఖ రూపంలో సీడబ్ల్యూసీ రాష్ట్ర ప్రభుత్వానికి పంపింది. ప్రధాన డ్యాం గ్యాప్--2లో గోదావరి నదీ గర్భం సముద్రమట్టానికి 8.32 మీటర్ల ఎత్తులో ఉంటుంది. అక్కడి నుంచి ప్రధాన డ్యాం నిర్మించాలి. కానీ.. 15.50 మీటర్ల నుంచి ప్రధాన డ్యాంను నిరి?మస్తున్నారు.

## ఈ పథకం ద్వారా 511 మంది కాపులకు లబ్ధి కలిగింది

ఆయన హయాంలోనే కాపులకు మేలు కలిగేలా పథకాలు అమలవుతున్నాయని బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖామాత్యులు ఎస్.సవిత స్పష్టం చేశారు. ఏపీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా శుక్రవారం శాసనమండలిలో ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఆమె స్పందిస్తూ, కాపుల సంక్షేమానికి ఏటా బడ్జెట్ లో అధిక ప్రాధాన్యమిస్తున్నామన్నారు. 2014-19 మధ్య విదేశీ విద్య కింద 1585 మంది కాపు విద్యార్థులకు విదేశాల్లో చదువుకునే అవకాశం కల్పించామన్నారు. ఆ 5 ఏళ్లలో రూ.153.11 కోట్లు కేటాయించామని, గత వైసీపీ ప్రభుత్వం కేవలం 81 మంది కాపు విద్యార్థులకు మాత్రమే విదేశీ విద్యా పథకం వర్తింప జేశారని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరవాత 331 మంది కాపు విద్యార్థులకు విదేశీ విద్యా పథకం బకాయిలు అందజేశామన్నారు. 2024-25లో కాపు సంక్షేమానికి రూ.4,440.25 కోట్లు ఖర్చు చేశామని, 2025-26లో కాపులకు రూ.5,571.48 కోట్లు కేటాయించామని తెలిపారు. 2014-19లో సీఎం చంద్రబాబు... కాపు భవనాల నిర్మాణాలకు నిధులిచ్చారని, తరవాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం గాలికొదిలేసిందని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే కాపు భవనాల నిర్మాణాలను పున:ప్రారంభించామన్నారు. గత ప్రభుత్వం కాపుల కోసం ఏడాదికి రూ.3,580 కోట్లు మాత్రమే కేటాయించిందన్నారు. కాపుల అభివృద్ధికి సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తోందని మంత్రి సవిత తెలిపారు. రూ.38.63 కోట్లతో ఆటో డ్రైవర్ల సేవా పథకం అమలు చేశామని, ఈ పథకం కింద 25,756 మంది కాపు లబ్ధిదారులకు ప్రయోజనం కలిగిందని తెలిపారు. సముద్రంలో చేపల వేట నిషేధం భృతి పథకం కింద రూ.1.02 కోట్లను కూటమి ప్రభుత్వం కేటాయించిందన్నారు. ఈ పథకం ద్వారా 511 మంది కాపులకు లబ్ధి కలిగిందన్నారు. మెగా డీఎస్సీ ఆన్ లైన్ కోచింగ్ ప్రోగ్రాం ద్వారా 639 మంది కాపు అభ్యర్థులకు ఉచిత కోచింగ్ అందివ్వగా, 54 కాపు అభ్యర్థులు టీచర్ ఉద్యోగాలు సాధించారన్నారు. కాపు నిరుద్యోగ యువతకు 50 శాతం సబ్సిడీపై రాయితీ రుణాలు అందించడానికి 2025-26 బడ్జెట్ లో రూ.217.79 కోట్ల కేటాయించామన్నారు.

## ఉపాధి హామీ చట్టం ఇక మీద కాంట్రాక్టర్ల చేతిలోకి వెళ్తుంది

మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని కోరిన PCC చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి.గుడివాడ MLA వెనిగళ్ల రాము గెలిచి అమెరికాలో ఉన్నాడని, కంటికి కనపడడని చెప్పిన గ్రామస్థులు. ఉపాధి హామీ పథకాన్ని చంపేశారు.కరువు పని దండుగ అనే స్థితికి తెచ్చారు .మన్రేగా 100 రోజుల పని కల్పించే చట్టం .కరువు పనిని పూర్తిగా భ్రష్టు పట్టించారు .కాంగ్రెస్ తెచ్చిన ఉపాధి చట్టంలో పనులు గ్రామసభలకు ఉండేవి .గ్రామానికి ఏం కావాలో గ్రామసభలు నిర్ణయించుకున్నాయి .బీజేపీ కొత్త చట్టంలో గ్రామసభల హక్కులు తీసేశారు .కేంద్రం నోటిఫికేషన్ ఇచ్చి పనులు నిర్ణయించడం అన్యాయం .కేంద్రం దయా దాక్షిణ్యాలు మీద ఉపాధి నడిపిస్తారు .వాళ్ళు ఇస్తే పని .. లేకుంటే లేదు .ఉపాధి హామీ చట్టం ఇక మీద కాంట్రాక్టర్ల చేతిలోకి వెళ్తుంది .కాంట్రాక్టర్లకు లేబర్ సప్లై చేసేలా ఉపాధి చట్టాన్ని మార్చారు .80 వేల కోట్లను కాంట్రాక్టర్లకు దోచి పెడుతున్నారు .బిజెపి కొత్త చట్టంలో 125 పని అనేది పచ్చి బూటకం .ఇది ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం .మన్రేగా కింద సగటున 52 రోజులు ఇవ్వలేక పోయారు .52 రోజులు పని ఇవ్వలేని వాళ్ళు 125 రోజులు అంటే ఎలా నమ్మాలి ? .బీజేపీ కొత్త చట్టంతో రాష్ట్రాల మీద భారం మోపారు .కాంగ్రెస్ తెచ్చిన చట్టంలో 90 శాతం నిధులు కేంద్రమే ఇవ్వాలి .ఇప్పుడు రాష్ట్రాలకు 40 శాతం నిధులు ఇవ్వాలని చట్టం చేశారు .అప్పుల్లో ఉన్న ఆంధ్ర రాష్ట్రానికి 40 శాతం నిధులు అనేది పెనుభారం .కాంగ్రెస్ చట్టంలో 500 కోట్లు ఇస్తే సరిపోయేది .బీజేపీ చట్టం తో రాష్ట్రం మీద 5 వేల కోట్ల భారం పడుతుంది .పాత చట్టం కింద 500 కోట్లు ఇవ్వడానికే దిక్కులేదు కానీ 5 వేల కోట్లు ఎలా ఇస్తారు ? .రాష్ట్రంపై భారం పడే పథకానికి చంద్రబాబు ఒప్పుకోవడం దారుణం .చట్టానికి మద్దతు ఇచ్చి , మళ్లీ ఢిల్లీలో నిధులు కావాలి అని ఎందుకు అడుగుతున్నారు ?.రాష్ట్రాన్ని మోసం చేసే బీజేపీ కి ఎందుకు బానిస అయ్యారు ? .జగన్ సైతం మోడీ ని ప్రశ్నించే దమ్ము లేదు .

## సంఖ్యాబలం లేదు.. ఆయనపై అవిశ్వాసం ఎలా పెడతారు

ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ స్పందించారు.ఏపీ అసెంబ్లీ లో నిర్వహించిన చిట్ చాట్‌లో ఆయన మాట్లాడుతూ అసలు సంఖ్యాబలం లేకుండా మండలి చైర్మన్‌పై అవిశ్వాసం ఎలా పెడతారని బొత్స ప్రశ్నించారు. లడ్డూ అంశంలో తాము చెప్పాలనుకుంది సభలోనే చెప్పామన్నారు. హరిటేజ్, ఇందాపూర్ మధ్య సంబంధముందని బొత్స మరోసారి సైతం వ్యాఖ్యానించారు.ఇందాపూర్ ద్వారా నెయ్యి సరఫరా జరుగుతోందని బొత్స సత్యనారాయణ తెలిపారు. బయట మార్కెట్‌లో హెరిటేజ్ నెయ్యి కిలో రూ.600 కాగా ఇందాపూర్ డెయిర్ కిలో నెయ్యి రూ. 658కి సరఫరా చేస్తోందని తెలిపారు. ధర తక్కువగా ఉంటే హెరిటేజ్ కల్తీ నెయ్యి అనుకోవాలా అని ప్రశ్నించారు. నెయ్యి వివాదాన్ని తిరుమల వెంకన్నే చూసుకుంటారని బొత్స వ్యాఖ్యానించారు. ఇప్పటికిప్పుడు ఎన్నికల జరిగినా తామే గెలుస్తామని దీమా వ్యక్తం చేశారు. అంగన్ వాడీలకు తమ పార్టీ అండగా ఉంటుందని బొత్స పేర్కొన్నారు.వైసీపీ నాయకుడు, మాజీ మంత్రి , ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ మరోసారి స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. ఏపీ శాసన మండలి సమావేశంలో ఆయన మాట్లాడుతుండగా అస్వస్థతకు గురికావడంతో అధికారులు వైద్యులను పిలిపించి ప్రాథమిక చికిత్స చేశారు.బీపీ హెచ్చు, తగ్గుదల కారణంగానే అస్వస్థతకు గురయ్యారని, ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని వైద్యులు ధృవీకరించారు. కాగా మెరుగైన చికిత్స కోసం బొత్సను హైదరాబాద్‌కు తరలించారు. అసెంబ్లీ వైద్యులు బొత్సకు రెగ్యులర్‌గా చికిత్స అందించే వైద్యులతో మాట్లాడారు. విశ్రాంతి అవసరమని వారు పేర్కొన్నారు. ఇటీవల బొత్స బ్రేయిన్ స్ట్రోక్‌కు గురి కాగా హైదరాబాద్‌కు తరలించి చికిత్స అందజేశారు.

# 13 ఏళ్ల లోపు వారికి సోషల్ మీడియా బ్యాన్

భావితరాల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని కీలక నిర్ణయాలు తీసుకున్నామన్నారు.రాష్ట్ర విభజన కష్టాలకు తోడు, గత పాలకుల విధ్వంస పాలన వల్ల తీవ్రంగా నష్టపోయిన ఆంధ్రప్రదేశ్‌ను ఇప్పుడు ఇటుక ఇటుక పేర్చి పునర్నిర్మాణం చేసుకోవాల్సి వస్తోందని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎన్డీయే కూటమి పక్షాలన్నీ పూర్తి సఖ్యతతో ఉన్నాయని, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ప్రధాని నరేంద్ర మోదీ సంపూర్ణ సహకారంతో రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్నామని వివరించారు. గత ఎన్నికల్లో కూటమి నిలబెట్టిన అభ్యర్థుల్లో 94 శాతం మందిని ప్రజలు గెలిపించారని, ఇది తమపై జనం పెట్టుకున్న నమ్మకానికి నిదర్శనమని చంద్రబాబు పేర్కొన్నారు. ఈ ఆర్థిక సంవత్సరానికి రూ.3.32 లక్షల కోట్లతో బడ్జెట్‌ను ప్రవేశపెట్టి, అభివృద్ధి, సంక్షేమాలను సమన్వయం చేస్తున్నామన్నారు.ప్రతిపక్షం తీరుపై సీఎం తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ప్రతిపక్ష హోదా ఇస్తేనే సభకు వస్తామని చెప్పడం రాజ్యాంగ విరుద్ధమని, ప్రజలు ఓట్లు వేస్తేనే అధికారం లేదా ప్రతిపక్ష హోదా వస్తాయని హితవు పలికారు. బాధ్యత గల పార్టీగా సభకు వచ్చి ప్రజా సమస్యలపై మాట్లాడకుండా తప్పించుకు తిరుగుతున్నారని విమర్శించారు. గడచిన 20 నెలల పాలనలో ఎన్నో కష్టాలను అధిగమించామని, ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ 'సూపర్ సిక్స్' హామీలను అమలు చేసి సూపర్ హిట్ చేశామని సగర్వంగా ప్రకటించారు. రాష్ట్రాన్ని సంక్షోభం నుంచి సంక్షేమం వైపు, విధ్వంసం నుంచి వికాసం వైపు నడిపిస్తున్నామన్నారు.గత ప్రభుత్వం కేంద్ర నిధులను, పథకాలను నిర్వీర్యం చేసిందని చంద్రబాబు ధ్వజమెత్తారు. 92 కేంద్ర ప్రాయోజిత పథకాల్లో 85 పథకాలు నిధుల మళ్లింపు వల్ల నిర్వీర్యం అయిపోయాయని గణాంకాలతో సహా వివరించారు. ముఖ్యంగా 'జల్ జీవన్ మిషన్' కింద రాష్ట్రానికి రూ.85 వేల కోట్లు రావాల్సి ఉండగా, గత పాలకులు కేవలం రూ.25 వేల కోట్లకే ప్రతిపాదనలు పంపి, చివరకు రూ.2500 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఈ పథకానికి జీవం పోశామని, ఇంటింటికీ కుళాయి ద్వారా నీరందించేందుకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీసుకుంటున్న చొరవ అభినందనీయమని కొనియాడారు. ప్రజలకు సుపరిపాలన అందించేందుకు తమ పోరాటం నిరంతరం కొనసాగుతుందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.13 ఏళ్ల లోపు పిల్లలకు సోషల్ మీడియాను బ్యాన్ చేస్తూ సీఎం చంద్రబాబు నాయుడు సంచలన నిర్ణయం తీసుకున్నారు.ఈ మేరకు అసెంబ్లీలో ఆయన ప్రకటన చేశారు. 90 రోజుల్లోనే దీన్ని అమలు చేసే దిశగా చర్యలు చేపడతామని తెలిపారు.13-16 మధ్య వయసున్న పిల్లలపైనా ఆలోచన చేస్తున్నామని, సోషల్ మీడియాతో నష్టం జరగకూడదన్నదే తమ ఆలోచన అని చంద్రబాబు పేర్కొన్నారు.కాగా చిన్న పిలలపై సోషల్ మీడియా తీవ్ర ప్రభావం చూపుతోందని, తద్వారా వారిలో మార్పులు వస్తున్నాయని, క్షమశిక్షణలోనూ అదుపు తప్పుతున్నారనే వాదనలు వినిపిస్తున్నాయి. మరి ముఖ్యంగా విద్యార్థులు కూడా సోషల్ మీడియాకు బానిసై మానసికంగా ఇబ్బందులకు గురవుతున్నట్లు సైంటిఫిక్‌గా కూడా రుజువు కావడంతో పెద్దలు, నిపుణులు నుంచి డిమాండ్లు కొనసాగుతున్నాయి. దీంతో ఈ డిమాండ్లపై ఏపీ ప్రభుత్వం పరిశీలన చేసింది. పిల్లలకు సోషల్ మీడియాను బ్యాన్ చేయాలని భావించింది. ఈ మేరకు సోషల్ మీడియా బ్యాన్‌పై ఏపీ అసెంబ్లీ వేదికగా ప్రభుత్వం విధివిధాలను ఖరారు చేసింది.వైసీపీ డిమాండ్ చేస్తున్న ప్రతిపక్ష హోదా అంశంపై సీఎం చంద్రబాబు అసెంబ్లీ వేదికగా స్పందించారు. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కి 11 సీట్లే ఇచ్చారని, ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తామనడం సరికాదని ఆయన వ్యాఖ్యానించారు.ప్రజలు ఓట్లు వేస్తేనే అధికార, ప్రతిపక్ష హోదాలు వస్తాయని చెప్పారు. ప్రస్తుతం తాము చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, అయినా సరే రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్నామని తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సూపర్ సిక్స్ హామీల ను అమలు చేస్తున్నామని చెప్పారు. గతంలో పూర్తిగా విధ్వంస పాలనే జరిగిందని, ఇప్పుడు రాష్ట్రాన్ని వికాసం వైపు నడిపిస్తున్నామని చంద్రబాబు పేర్కొన్నారు.రాబోయే రోజుల్లో ...రాబోయే రోజుల్లో ప్రతి ఇంటికి నల్లా నీళ్లు ఇస్తామన్నారు. కేంద్ర పథకాలకు గత ప్రభుత్వం సమాన గ్రాంట్లు ఇవ్వలేదని గుర్తు చేశారు. దీంతో చాలా పథకాలకు కేంద్రం నిధులు ఇవ్వలేకపోయిందని చంద్రబాబు తెలిపారు. గోదావరి పుష్కరాలకంటే పోలవరం సాకారమవుతోందన్నారు. పోలవరం నిర్మాణం క్వాలిటీ విషయంలో రాజీపడకుండా పని చేస్తున్నామన్నారు. జగన్ హయాంలో ప్రభుత్వ ఆస్తులు తాకట్టు పెట్టి మరీ అప్పులు తీసుకొచ్చారని తెలిపారు. అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి ప్రభుత్వంపై భారం మోపారని చెప్పారు. అలాంటి రుణాలను రీ షెడ్యూల్ చేయించామని, మరికొన్నింటికి కూడా ప్రయత్నం చేస్తున్నామని చంద్రబాబు స్పష్టం చేశారు.క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలని దిశానిర్దేశం చేశారు.మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో గతంలో చేపట్టిన డ్రైనేజీ నిర్మాణాల్లో చోటుచేసుకున్న లోపాలపై మంత్రి సుదీర్ఘంగా చర్చించారు. కొన్ని ప్రాంతాల్లో సరైన లెవల్స్ లేకపోవడం వల్ల మురుగునీరు నిలిచిపోయి ప్రజల ఆరోగ్యానికి ముప్పు వాటిల్లుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంజనీరింగ్ విభాగం అధికారులు ప్రత్యేకంగా సమావేశమై, ఎక్కడైతే నీరు ఆగుతుందో ఆ ప్రాంతాలను గుర్తించి తక్షణమే సరిచేయాలని ఆదేశించారు. అవసరమైతే లోపభూయిష్టమైన నిర్మాణాలను తొలగించి, కొత్తగా నిర్మించాలని సూచించారు. ఏ అధికారి హయాంలో ఈ పొరపాట్లు జరిగాయో రికార్డుల్లో నమోదు చేసి, వారిని బాధ్యులను చేయాల్సిన అవసరం ఉందని కలెక్టర్లకు స్పష్టం చేశారు.ఉమ్మడి జిల్లాలో ఏళ్ల తరబడి అపరిష్కృతంగా ఉన్న అటవీ, రెవెన్యూ భూముల వివాదాలను పరిష్కరించేందుకు ఈ 99 రోజుల ప్రణాళికను వేదికగా చేసుకోవాలని మంత్రి సూచించారు. కొత్తగూడెం, సత్తుపల్లి, ఇల్లెందు, వైరా వంటి నియోజకవర్గాల్లోని పలు గ్రామాల్లో ఈ సమస్య తీవ్రంగా ఉందని, దీనివల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు. కలెక్టర్లు, డి.ఎఫ్.ఓలు, రెవెన్యూ యంత్రాంగం ఉమ్మడిగా క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి, సరిహద్దులను ఖరారు చేయాలన్నారు. కొత్తగా ఎన్నికైన సర్పంచులు, కౌన్సిలర్లు, మేయర్లు, చైర్మన్లకు పాలనాపరమైన అంశాలపై పూర్తిస్థాయి అవగాహన కల్పించేందుకు ఈ నెల 12న ఉమ్మడి జిల్లా స్థాయిలో ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు మంత్రి ప్రకటించారు.

# జగన్ హయాంలో ఆర్థిక విధ్వంసం వల్ల రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కి వెళ్లింది

ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన రూ.3.32 లక్షల కోట్ల బడ్జెట్, ఐదు కోట్ల ఆంధ్రుల ఆకాంక్షలకు ప్రతిరూపమని ఆయన కొనియాడారు. ఇన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా, సామాజిక భద్రతా పెన్షన్ల కోసమే రూ. 33 వేల కోట్లు కేటాయించడం సీఎం చంద్రబాబు సాహసోపేతమైన నిర్ణయమని ప్రశంసించారు.గత ప్రభుత్వ హయాంలో అనాలోచిత విద్యుత్ కొనుగోళ్ల వల్ల డిస్కంలకు రూ. 12,250 కోట్ల నష్టం వాటిల్లిందని, విద్యుత్ సంస్థలు రూ. 1.29 లక్షల కోట్ల నష్టాల్లో కూరుకుపోయాయని ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం వచ్చాక 'ట్రూడౌన్' పేరిట ఛార్జీలు తగ్గించి ప్రజలకు ఉపశమనం కలిగించామని పవన్ చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వం రూ. 9 లక్షల కోట్ల అప్పులను, రూ. 35 వేల కోట్ల పెండింగ్ బిల్లులను వదిలి వెళ్లిందని విమర్శించారు. ఇందులో ఇప్పటికే రూ. 25 వేల కోట్ల బకాయిలను తమ ప్రభుత్వం చెల్లించిందని స్పష్టం చేశారు.గత ప్రభుత్వం రాష్ట్ర వాటా నిధులు ఇవ్వకపోవడం వల్ల రూ. 8,700 కోట్ల కేంద్ర నిధులు నిరుపయోగమయ్యాయని, ఇప్పుడు కూటమి ప్రభుత్వం రూ. 7 వేల కోట్లు కేటాయించి ఇంటింటికీ మంచినీరు అందించే ప్రాజెక్టును వేగవంతం చేస్తోందని వివరించారు. "నేను నాటిన చెట్ల ఫలాలు నా కోసం కాదు.. భావితరాల కోసం" అన్న రవీంద్రనాథ్ ఠాగూర్ సూక్తిని ఉటంకిస్తూ, బడ్జెట్‌లో భావితరాల బాగు కోసం సీఎం చంద్రబాబు మంచి నిర్ణయాలు తీసుకున్నారని కొనియాడారు.వైసీపీకి 11మంది సభ్యులున్నా 11వందల మంది ఉన్నట్లుగా మాట్లాడుతారని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ (ఖుఖుఖు ఖుశ్రీ,ఖుఅ)ఎద్దేవా చేశారు. వైసీపీ నేతలు చెప్పే అసత్యాలు కూడా ప్రజలు నిజాలని బలంగా నమ్మే ప్రమాదం ఉందని చెప్పుకొచ్చారు. ఇతరుల స్వేచ్ఛను, హక్కులను హరించటం తమ హక్కని వైసీపీ భావిస్తోందని మండిపడ్డారు. ఇలాంటి అసభ్య పదజాలంతో మాట్లాడే వారిని కట్టడి చేయాలని కోరారు. దోపిడి చేసే దొంగ పోలీసులను చూసి.. దొంగే దొంగ అని అరిచినట్లుగా జగన్ అండ్ కో తీరు ఉందని సెటైర్లు గుప్పించారు. ద్రవ్యవినిమయ బిల్లుపై పవన్ కల్యాణ్ అసెంబ్లీలో మాట్లాడారు.

కల్తీ వాళ్లే చేస్తారు..

కల్తీ వాళ్లే చేస్తారని... నిందలు మాత్రం కూటమి ప్రభుత్వంపై మోపుతారని పవన్ కల్యాణ్ ఆగ్రహించారు. ఎవరు ఎమ్మెల్యేగా గెలవాలన్నా.. అన్ని కులాల వాళ్లు ఓట్లు వేయాల్సిందేనని తెలిపారు. ఈ మధ్య కొందరు ఇష్టం వచ్చినట్లుగా తిట్టి కులం వెనుక దాక్కుంటున్నారని ఫైర్ అయ్యారు. ఇష్టం వచ్చినట్లుగా తిట్టి కులం వెనుక దాక్కుంటే రాష్ట్రం నష్టపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కులం దాటకపోతే ఏపీ విచ్ఛిన్నమవుతుందని.. ఈ విషయాన్ని ప్రజలకు అర్థమయ్యేలా మనమే చెప్పాలని అన్నారు. లేకపోతే ఎంత బడ్జెట్ పెట్టినా ఉపయోగం ఉండదని చెప్పుకొచ్చారు. పోలవరం, అమరావతిని వైసీపీ పక్కన పెట్టిందని పవన్ కల్యాణ్ ధ్వజమెత్తారు.ఆ అంటే బదిలీ అన్నట్టుగా ఉన్నది. రేవంత్‌రెడ్డి మేనల్లుడి మనుషులు నియోపొలిస్‌లో అక్రమ మైనింగ్ చేస్తున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ఎల్పీ ఉపనేత హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తంచేశారు. మొబైల్ క్రషింగ్ ప్లాంట్‌కు మాత్రమే నిబంధనలుంటే ఫిక్స్‌డ్ క్రషింగ్ ప్లాంట్ పెట్టారని మండిపడ్డారు. అసలు హెచ్ఎండీఏకు చెందిన 17 ఎకరాల భూమిని సీఎం మేనల్లుడి అనుయాయులకు ఎలా ఫ్రీగా ఇస్తారని నిలదీశారు. యాక్షన్ ద్వారా ఎందుకు ఆ భూమిని కేటాయించలేదని ప్రశ్నించారు. తెలంగాణభవన్‌లో బుధవారం మీడియా ప్రతినిధులతో హరీశ్ ఇష్టాగోష్టిగా మాట్లాడారు. ల్యాండ్ లీజుకిస్తే 6 నుంచి 7 శాతం ఫీజు కట్టాలని చెప్పారు. మేనల్లుడి అనుయాయులు రూ.60-70 కోట్లు ప్రభుత్వానికి ఎగ్గొడుతున్నారని తెలిపారు. లెటర్‌లో పది ఎకరాలు ఇస్తే 17 ఎకరాల్లో మైనింగ్ జరుగుతున్నదని మండిపడ్డారు.17 లక్షల క్యూబిక్ మీటర్ల బండకు ఫీజు ఎగ్గొట్టారని, అకడ రెడీమిక్స్‌కు పర్మిషన్ లేదని చెప్పారు. పటాన్‌చెరు ఎమ్మెల్యే మైనింగ్ కంపెనీకి పెనాల్టీ వేసిన అధికారులు దీనికి ఎందుకు వేయడం లేదని ప్రశ్నించారు. మంత్రి పొంగులేటి సంస్థ రాఘవ కన్‌స్ట్రక్షన్ ఎలాంటి అనుమతులు లేకుండా రాజేంద్రనగర్‌లో మైనింగ్ దందా నడుపుతున్నదని, నిజనిర్ధారణ కోసం బీఆర్ఎస్ బృందం గురువారం అక్కడికి వెళ్తుందని చెప్పారు. అక్రమ మైనింగ్‌కు సంబంధించిన పూర్తి వివరాలను బీఆర్ఎస్ నేతలు అక్కడ ఆధారాలతోసహా ఇస్తారని చెప్పారు.యంగ్ ఇండియా స్కూళ్ల నిర్మాణ టెండర్లను 5 శాతం అధిక రేటుకు కట్టబెడుతున్నారని, ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు త్వరలోనే బయటపెడుతానని చెప్పారు.రెండున్నరేండ్లు కావస్తున్నా కాంగ్రెస్ పాలనలో కనీస స్థిరత్వం లేదని హరీశ్ మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి పాలన చేతగాక, తన అసమర్థతను అధికారుల మీదికి నెట్టేస్తున్నాడని విమర్శించారు.

# బొత్స ఆరోగ్యంగా హౌస్‌కు రావడం సంతోషకరం

విద్యార్థినిల నీతివంతమైన ప్రవర్తన ఆదర్శనీయమని ప్రశంసించారు. విద్యార్థినిల నిజాయితీ విద్యాశాఖ గౌరవాన్ని మరింత ఇనుమడింపజేసిందన్నారు. 'నిజాయితీలో మా పిల్లలు బంగారం' అని మంత్రి లోకేశ్ అన్నారు.తిరుపతి జిల్లా వెంకటగిరి జెడ్పీ గర్ల్స్ హైస్కూల్‌లో చదువుతున్న విద్యార్థినిలు తమ నిజాయితీతో ఆదర్శంగా నిలిచారు. నిన్న(గురువారం) సాయంత్రం స్కూలు ముగిసిన తర్వాత వెంకటగిరి ఎస్‌బీఐ బ్యాంకు వద్ద మన్నవరం బస్సు కోసం ఎదురుచూస్తున్న సమయంలో విద్యార్థినిలకు ఒక పర్సు కనిపించింది. ఆ పర్సులో బంగారు నగలు, నగదు ఉన్నాయి. ఎటువంటి ఆలోచన లేకుండా 8వ తరగతి విద్యార్థినిలు బి. గురుప్రియ, బి. గీతిక, ఎం. గీతిక, 6వ తరగతి చదువుతున్న పద్మశ్రీ, 7వ తరగతి విద్యార్థిని హేమలతలు వెంటనే పర్స్‌ను తీసుకుని సమీపంలోని పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఎస్ఐ స్వరూపకు అందజేశారు.పోలీసుల నుంచి అభినందనలు అందుకున్న తర్వాత విద్యార్థినిలు బస్ స్టాప్ వద్దకు వచ్చారు. అక్కడ ఓ మహిళ ఆ పర్సు వెతుకుతూ పిల్లలను అడిగింది. విద్యార్థినిలు తమకే దొరికిందని.. పోలీస్ స్టేషన్‌లో ఇచ్చేశామని చెప్పి ఆమెతో పాటు మళ్లీ స్టేషన్‌కు వెళ్లారు. ఎస్ఐ ఆ మహిళ వివరాలు తెలుసుకుని... పర్సులోని నగలు, నగదు ఆమెవేనని నిర్ధారించుకుని అందజేశారు.ఈ సంఘటనపై విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ స్పందిస్తూ.. 'నిజాయితీలో మా పిల్లలు బంగారం' అని కొనియాడారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు నిజాయితీ, నైతిక విలువలకు నిలువెత్తు నిదర్శనంగా నిలిచారని పేర్కొన్నారు. 'చిన్న వయసులోనే మీ నీతివంతమైన ప్రవర్తన ఆదర్శంగా నిలిచింది చెల్లెమ్మలూ. మీకు ఎల్లప్పుడూ అండగా ఉండే అన్నగా నేను గర్విస్తున్నాను. మీ నిజాయితీ మన విద్యాశాఖ గౌరవాన్ని మరింత ఇనుమడింపజేసింది. హృదయపూర్వక అభినందనలు చిట్టితల్లులూ' అని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు.విపక్ష నేత, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ ఏపీ శాసనమండలికి వచ్చారు. ఆయనను మంత్రి లోకేశ్ ఆత్మీయంగా పలకరించారు. 'బొత్స సత్యనారాయణ గారు నమస్కారం' అంటూ పలకరించారు మంత్రి. బొత్స సత్యనారాయణ వినకపోవడంతో వెంటనే కల్పించుకున్న చైర్మన్.. 'మంత్రి నారా లోకేశ్ మిమ్మల్ని పరామర్శిస్తున్నారు' అంటూ బొత్సకు తెలియజేశారు. వెంటనే మంత్రి మాట్లాడుతూ..'గురువుగారు చిన్న అనారోగ్య సమస్యతో బాధపడ్డారు. ఆయన తిరిగి ఆరోగ్యంగా హౌస్‌కు రావడం ఆనందంగా ఉంది' అని మంత్రి లోకేశ్ అన్నారు.ఇటీవల మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ అస్వస్థతకు గురైన విషయం తెలిసిందే. వెంటనే ఆయనను కుటుంబసభ్యులు హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించి చికిత్స అందజేశారు. చికిత్స అనంతరం మాజీ మంత్రి కోలుకున్నారు. సోషల్ మీడియాలో బొత్స ఆరోగ్యంపై వార్తలు వచ్చిన నేపథ్యంలో ఆయన వెంటనే స్పందించారు. తన ఆరోగ్యంపై ఆందోళన అనవసరమని, తాను ఆరోగ్యంగానే ఉన్నట్లు మాజీ మంత్రి స్పష్టం చేశారు.

# ప్రజలకు మంచి చేయండి.. లేదా రాజీనామా చేసి ఇంట్లో కూర్చోండి'

మాజీ మంత్రి రోజా అన్నారు. దేవుడిని రాజకీయాల్లోకి లాగొద్దని చెప్పిన తర్వాత కూడా సీఎం, డిప్యూటీ సీఎం, చివరికి హోం మంత్రి కూడా దిగజారి మాట్లాడుతున్నారని చెప్పారు. వారి తీరును రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.ఇవాళ భీమవరంలో రోజా మాట్లాడుతూ.. 'శాసన మండలిలో కూడా చైర్‌పర్సన్ మోషన్‌రాజు కులం గురించి మాట్లాడే స్థాయికి దిగజారిపోయే పరిస్థితికి కూటమి ప్రభుత్వం వచ్చింది. అసెంబ్లీలో కూటమి నేతలు లేనిపోనివన్నీ మాట్లాడుతూ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు. మంత్రి స్థానంలో ఉన్న అచ్చెన్నాయుడు ఒక్కరోజు కూడా సక్రమంగా మాట్లాడారా?కూటమి నేతలు భక్తుల మనోభావాలను దెబ్బతీయవద్దు. లడ్డూ అంశాన్ని డైవర్ట్ చేయడానికి కులాల ప్రస్తావన తీసుకురాకూడదు. రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు పెట్టినా కూటమిని ఓడించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు. రాజకీయాల్లో ఉన్నారు.. ప్రజలకు మంచి చేయండి.. లేదా రాజీనామా చేసి ఇంట్లో కూర్చోండి' అని అన్నారు.కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యలపై దృష్టి పెట్టడం లేదని మాజీ మంత్రి ఆర్కే రోజా తీవ్ర విమర్శలు చేశారు. రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పెరుగుతున్నప్పటికీ ప్రభుత్వం వాటిని పట్టించుకోవడం లేదని ఆమె ఆరోపించారు.తిరుమల టీటీడీ లడ్డూ విషయంలో ఎటువంటి కల్తీ జరగలేదని సుప్రీంకోర్టు మరియు సిట్ స్పష్టంగా తేల్చి చెప్పాయని రోజా పేర్కొన్నారు. అయినప్పటికీ ఈ అంశాన్ని రాజకీయంగా ఉపయోగించుకునేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని ఆమె విమర్శించారు. తిరుమల వంటి పవిత్రమైన స్థలాన్ని రాజకీయాలకు వేదికగా మార్చడం సరైంది కాదని అన్నారు.మహిళ హోం మంత్రి అనిత మాట్లాడుతున్న తీరు కూడా తగిన విధంగా లేదని రోజా వ్యాఖ్యానించారు. ఆమె పదవికి తగిన విధంగా మాట్లాడాలని సూచించారు. అదేవిధంగా శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషన్ రాజు విషయంలో కూటమి నాయకులు కులం, మతం ప్రస్తావన తీసుకురావడం కూడా తప్పు అని ఆమె అన్నారు. రాజకీయాల్లో వ్యక్తిగత దూషణలు, కులం-మతం ప్రస్తావనలు చేయడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని వ్యాఖ్యానించారు.అచ్చెన్నాయుడు మాట్లాడుతున్న తీరు కూడా సరిగా లేదని రోజా విమర్శించారు. అచ్చెన్నాయుడు అడ్డంగా గాడి.. పెరిగాడు?....ఆయన ఏమి మాట్లాడుతున్నారో అర్థం కావడం లేదని వ్యాఖ్యానించారు. ప్రజా సమస్యలపై దృష్టి పెట్టకుండా పరస్పరం విమర్శలు చేసుకోవడం వల్ల రాష్ట్రానికి ప్రయోజనం ఉండదని ఆమె అన్నారు.అవసరం ఎంతో ఉందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. సైనికపరమైన జోక్యం ద్వారా ఏ సమస్యనూ పరిష్కరించలేమని ఆయన చెప్పారు.

# ఇక్కడి ప్రజలు అంత ఖర్చు పెట్టే స్థితిలో లేరు

ప్రభుత్వం ముమ్మర ప్రయత్నాలు చేస్తోందని అసెంబ్లీలో వెల్లడించారు. వట్టిచెరుకూరులో డిస్నీ ల్యాండ్ ఏర్పాటుపై ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు. ప్రస్తుతం డిస్నీ ల్యాండ్ వంటి భారీ థీమ్ పార్కులు ప్రపంచవ్యాప్తంగా కేవలం మెట్రో నగరాల్లో మాత్రమే అందుబాటులో ఉన్నాయని, మన రాష్ట్రంలో కూడా అటువంటి వసతుల కల్పనకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా ఆయన అసెంబ్లీలో పేర్కొన్నారు.పర్యాటక అభివృద్ధిలో భాగంగా ఇప్పటికే ప్రభుత్వం వండర్‌లా , ఇమేజికా వంటి ప్రముఖ జాతీయ, అంతర్జాతీయ సంస్థలతో సంప్రదింపులు జరుపుతోందని మంత్రి తెలిపారు. అయితే, డిస్నీ ల్యాండ్ వంటి భారీ ప్రాజెక్టులు రావాలంటే అక్కడికి వచ్చే పర్యాటకుల సంఖ్య, వారు ఖర్చు చేసే శక్తి వంటి అంశాలపై ఆధారపడి ఉంటాయని ఆయన వివరించారు. రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని లాభసాటిగా మార్చేందుకు, మరిన్ని పెట్టుబడులను ఆకర్షించేందుకు ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తోందని ఈ సందర్భంగా అసెంబ్లీలో మంత్రి స్పష్టం చేశారు.ఏపీ అసెంబ్లీ సమావేశాలు 15వ రోజుకు చేరుకున్నాయి. శుక్రవారం ఉదయం ప్రశ్నోత్తరాలతో శాసనసభ ప్రారంభమైంది. గుంటూరు జిల్లాలోని వట్టిచెరుకూరు వద్ద డిస్నీల్యాండ్ ఏర్పాటుపై ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు ప్రశ్న లేవనెత్తారు. డిస్నీ ల్యాండ్ ప్రపంచవ్యాప్తంగా అద్భుతమైన వినోద కేంద్రాలను ఏర్పాటు చేస్తోందని.. వట్టిచెరుకూరులో జాతీయ రహదారి పక్కన అనువైన భూమి అందుబాటులో ఉందని అన్నారు. డిస్నీ ల్యాండ్ ఏర్పాటుకు అక్కడి రైతులు 500 ఎకరాల భూమిని ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పర్యాటకానికి ప్రాధాన్యం ఇస్తోందని, ఈ నేపథ్యంలో డిస్నీ ల్యాండ్ ఏర్పాటు కోసం చర్యలు తీసుకోవాలని కోరారు. కొందరు ప్రవాస భారతీయులు కూడా దీనిపై ఆసక్తి చూపుతున్నారని ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు పేర్కొన్నారు.ఈ ప్రశ్నకు మంత్రి కందుల దుర్గేశ్ సమాధానమిస్తూ.. రాష్ట్ర ప్రభుత్వం వండర్ లా, ఇమేజికా వంటి సంస్థలతో సంప్రదింపులు జరుపుతోందని తెలిపారు. వీరు తిరుపతిలో వినోద కేంద్రం ఏర్పాటుకు ఆసక్తి చూపుతున్నారని వివరించారు. డిస్నీ ల్యాండ్ చాలా పెద్ద ప్రాజెక్ట్ అని.. దీనికి భారీగా ఖర్చు అవుతుందని మంత్రి స్పష్టం చేశారు. ఒక్క కేంద్రం ఏర్పాటుకు 30 నుంచి 60 వేల కోట్ల రూపాయల వరకు ఖర్చు అవుతుందన్నారు. ప్రస్తుతం డిస్నీ ల్యాండ్ మెట్రో నగరాల్లో మాత్రమే ఉందన్నారు. ఇక్కడ అంత ఖర్చుతో ఏర్పాటు చేస్తే వయబులిటీ కాకపోవచ్చని అభిప్రాయపడ్డారు. ఇక్కడి ప్రజలు అంత ఖర్చు పెట్టే స్థితిలో లేరని మంత్రి పేర్కొన్నారు.పీపీపీ విధానంలో ఇలాంటి ప్రాజెక్టులను ఏర్పాటు చేయవచ్చని మంత్రి వెల్లడించారు. పర్యాటక ప్రాజెక్టులకు ప్రభుత్వం రాయితీలు ఇస్తోందని.. పర్యాటక రంగానికి పరిశ్రమ హోదా కల్పించామని తెలిపారు. భాగస్వామ్య సదస్సులో 18 వేల కోట్ల రూపాయల విలువైన పర్యాటక ప్రాజెక్టుల ఒప్పందాలు జరిగినట్లు మంత్రి కందుల దుర్గేశ్ వెల్లడించారు.అయ్యాయని ఆయన పేర్కొన్నారు.

## మిడ్జిల్ మండల కేంద్రంలో అంగన్వాడి భవన నిర్మాణానికి భూమి పూజ చేసిన: జడ్చర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ జ్యోతి అల్వాల్ రెడ్డి




సలీం మిడ్జిల్ **మార్చి 07 స్ఫూర్తి న్యూస్:** మిడ్జిల్ మండల కేంద్రంలోని 12వ వార్డు ఎస్సీ కాలనీలో అంగన్వాడి భవన నిర్మాణానికి టెంకాయ కొట్టి భూమి పూజ చేసిన జడ్చర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ జ్యోతి అల్వాల్ రెడ్డి. గ్రామ సర్పంచ్ ఎడ్ల శంకర్ గ్రామంలో ముందు ముందు పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని వారు మాట్లాడుతూ తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మమతా మన్యం. వార్డు సభ్యులు పర్వతాలు. వెంకటయ్య. గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకులు రామ్ గౌడ్. గ్రామ ప్రజలు ఇందులో పాల్గొన్నారు

## చిల్వేర్ పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం




సలీం మిడ్జిల్ **మార్చి 07 స్ఫూర్తి న్యూస్:** మిడ్జిల్ మండల చిల్వేర్ గ్రామంలో ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఎందు మార్చి 8 అనగా. 7 - 3-2026- నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ బోల్గమ్ నాగరాజు గౌడ్ ఉపాధ్యాయులు కలిసి ప్రధానోపాధ్యాయులు. ఆర్. ఎస్. ఎస్. శ్యామల కుమారి నీ మధ్యాహ్న భోజన వర్కర్లు బంగారమ్మ అంగన్వాడి ఆయా అనితకు పూలమాలలు వేసి శాలువాలతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సి వెంకటయ్య. గురు ప్రసాద్ గౌడ్. హా రియా. రమేష్ గౌడ్. పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు

## మిడ్జిల్ మండల అంబేద్కర్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడిగా బరిగెల వెంకటయ్య ఏకగ్రీవం



సలీం మిడ్జిల్ **మార్చి 07 స్ఫూర్తి న్యూస్:** మిడ్జిల్ మండల కేంద్రంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు దేవయ్య ఆధ్వర్యంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. త్వరలోనే కాంస్య విగ్రహంతో పాటు గ్రంథాలను కూడా ఏర్పాటు చేస్తామన్నారు. ఉత్సవ కమిటీ అధ్యక్షుడిగా వరిగెల వెంకటయ్య. గౌరవ అధ్యక్షుడిగా బరిగల బాలయ్య. ఉపాధ్యక్షుడిగా బుచ్చయ్య. మావిళ్ళ వెంకటయ్య. ప్రధాన కార్యదర్శిగా బరిగల వెంకట్ సాగర్. కోశాధికారిగా బరిగెల సుదర్శన్. సహాయ కార్యదర్శిగా. బరిగెల దేవరాజ్. ప్రచార కార్యదర్శిగా బరిగల రవీంద్ర. సలహాదారులుగా ధనియాలు. రాములు. ఎర్రోళ్ల మల్లేష్ మన్యం. కురుమయ్య. సురేష్. ప్రభుదాస్. శివ. అశోక్. భరత్ తదితరులు పాల్గొన్నారు

## మహిళల భద్రతను సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరు భావించాలి - పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం



కూకట్పల్లి ప్రతినిధి, **మార్చి 07 నిజం న్యూస్:** " ఇబ్బందుల్లో ఉన్న మహిళల కోసం ' స్టాండ్ విత్ హర్ ' అనే నినాదం తీసుకొని వారికి అండగా నిలబడాలి - పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం. " తెలంగాణ మహిళా భద్రతా విభాగం ఆధ్వర్యంలో చేపడుతున్న మహిళల భద్రత లక్ష్యంగా ఆమె కోసం నిలబడండి ( స్టాండ్ విత్ హర్ ) అనే విన్నూత కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు కూకట్ పల్లి జేఎన్టీయూ క్యాంపస్ కి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి కి స్వాగతం పలికిన నియోజకవర్గ ఇంచార్జి బండి రమేష్, పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ సాంకేతికత పెరిగిన తర్వాత సోషల్ మీడియాలో మహిళలపై వేధింపులు పెరిగాయని, ఈ సందర్భంలో చట్టాల బలోపేతం, రక్షణ చర్యలతో పాటు మనల్ని మనం మనుషులుగా సంస్కరించుకుని బాధ్యతతో మెలగాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మహిళల భద్రతను సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరు భావించాలని అన్నారు. ప్రతి మహిళను మన ఇంటి ఆడబిడ్డగా భావించి, గౌరవించాలన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకోవడంతో మన బాధ్యత తీరిపోలేదు. మహిళల ప్రాధాన్యతను గుర్తించి, బాధ్యతలను అప్పగించడంలో ప్రజా ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుంది. ప్రజా ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు మహిళల పేరుతోనే అందిస్తున్నమని, రేషన్ కార్డుల నుంచి ఇందిరమ్మ ఇళ్ల వరకు మహిళల పేరుతో అందిస్తున్నాం అన్నారు. సోలార్ విద్యుత్ నుంచి ఆర్టీసీ అద్దె బస్సుల వరకు మహిళలను వ్యాపారవేత్తలుగా ప్రోత్సహిస్తున్నాం అన్నారు. తెలంగాణ రైజింగ్ 2047 విజన్ లక్ష్య సాధనలో మహిళల ముందడుగే కీలకం. మహిళలు ఆర్థిక ప్రగతి సాధించడంతోనే తెలంగాణ రాష్ట్రం 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చెందుతుంది. మహిళలకు సంపూర్ణ భద్రత కల్పించడంతోనే ఇవన్నీ నెరవేరుతాయి అన్నారు.

## నల్లచెరువు పార్క్ ప్రారంభోత్సవం గురించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించిన బండి రమేష్



కూకట్పల్లి ప్రతినిధి, **మార్చి 07 నిజం న్యూస్:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జేఎన్టీయూ లో శనివారం జరిగిన స్టాండ్ విత్ హర్ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా టీపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ స్థానిక నాయకులతో కలిసి స్వాగతం పలికారు. సీఎం కి కు పూల మొక్కను ఇచ్చి కార్యక్రమానికి తీసుకుని వెళ్లారు. ఈ సమయంలోనే సోమవారం రేవంత్ ప్రారంభించనున్న నల్లచెరువు పార్కు విషయమై ఇరువురు నేతలు చర్చించుకున్నారు.




**నిజం న్యూస్ శేర్లింగంపల్లి ప్రతినిధి, మార్చి 7:**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్‌లో బొబ్బా నవతారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళా పురస్కారాల ప్రదానోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి.ఆర్, కూకట్ పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు.

# శాంతి భద్రతల్లోనే కాదు.. క్రీడల్లోనూ మగువలే మేటి!

### పోలీస్ విధులతో పాటు క్రీడారంగంలో సత్తా చాటుతున్న మహిళా పోలీసులు

హైదరాబాద్, **మార్చి 07 నిజం న్యూస్:** విధి నిర్వహణలో కఠినంగా ఉంటూనే, మరోవైపు క్రీడా మైదానంలో పతకాల పంట పండిస్తున్నారు సైబరాబాద్ మహిళా పోలీసులు. శాంతిభద్రతల పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తూనే, యోగా, స్విమ్మింగ్, టేబుల్ టెన్నిస్ వంటి విభాగాల్లో జాతీయ స్థాయి ప్రతిభను కనబరుస్తూ తోటి సిబ్బందికి ఆదర్శంగా నిలుస్తున్నారు. మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వారి విజయగాథలపై ప్రత్యేక కథనం.

బహుముఖ ప్రజ్ఞాశాలి: జి. రాజమణి, డబ్ల్యూపీసీ రాజమణి కేవలం పోలీస్ విధులకు మాత్రమే పరిమితం కాకుండా, వివిధ క్రీడల్లో తనదైన ముద్ర వేశారు.

స్విమ్మింగ్: 50 మీటర్ల ఫ్రీ స్టైల్ విభాగంలో బంగారు పతకాన్ని సాధించారు.

యోగా: ట్రెడిషనల్ యోగాసన (18-28 ఏళ్ల విభాగం)లో స్వర్ణ పతకం కైవసం చేసుకున్నారు.

అథ్లెటిక్స్: 5000 మీటర్లు, 10000 మీటర్ల ట్రాక్ ఈవెంట్లలో రెండు వెండి పతకాలు సాధించి తన వేగాన్ని నిరూపించుకున్నారు.

బ్యాడ్ మిన్ టన్ లో సత్తా: ఎన్. రోహిణి, ఆర్ఎస్ఐ ఆర్.ఎస్.ఐ గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న రోహిణి, బ్యాడ్ మిన్ టన్ క్రీడల్లో తిరుగులేని ప్రతిభను చాటుతున్నారు. బ్యాడ్మింటన్: ఎన్.జి.ఓ ఓపెన్ విభాగంలో బంగారు పతకం సాధించారు. టేబుల్ టెన్నిస్: ఓపెన్ డబుల్స్ విభాగంలో వెండి పతకాన్ని, టీమ్ ఈవెంట్లో కాంస్య



పతకాన్ని గెలుపొందారు.

యోగాసనాల్లో రాణిస్తున్న సరిత, డబ్ల్యూపీసీ

మహిళా కానిస్టేబుల్ సరిత యోగా రంగంలో విశేష ప్రతిభ కనబరుస్తున్నారు. ట్రెడిషనల్ యోగాసనాలు, ఆర్టిస్టిక్ యోగాసనాల విభాగాల్లో పట్టు సాధించి రెండు కాంస్య పతకాలను తన ఖాతాలో వేసుకున్నారు.

**టేబుల్ టెన్నిస్ స్టార్:** సత్యమ్మ, డబ్ల్యూపీసీ

సత్యమ్మ అటు యోగాలో, ఇటు టేబుల్ టెన్నిస్ లో రాణిస్తున్నారు. టేబుల్ టెన్నిస్: ఓపెన్ డబుల్స్ లో వెండి పతకం, ఓపెన్ సింగిల్స్ లో కాంస్య పతకం సాధించారు.

యోగా: ఆర్టిస్టిక్ యోగాసన సింగిల్ విభాగంలో వెండి పతకాన్ని గెలుచుకున్నారు. వృత్తిపరమైన ఒత్తిడిని అధిగమిస్తూ, క్రీడల్లో రాణిస్తున్న ఈ మహిళా పోలీసులు సమాజానికి, పోలీస్ శాఖకు గర్వకారణంగా నిలుస్తున్నారు.

**బంగారు పథకాలు..**

ఖో-ఖో విభాగంలో ఈ. శ్వేత, జి. గంగ, ఎస్. శిరీష, పి. శ్వేత, బి. అనిత, జి. రాజమణి, ఎన్. వనజ, యు. వసంత, ఏ. గాయత్రి, ఈ. రేణుక, కె. దివ్య, బి. గాయత్రి, మహేశ్వరి, జి. స్వాతి , పి. స్వర్ణలత తమ జట్టుతో కలిసి స్వర్ణ పతకాన్ని సాధించారు. అలాగే బ్యాడ్మింటన్ విభాగంలో ఎన్. రోహిణి, తేజశ్రీలు బంగారు పతకాలు గెలుచుకోగా.. అథ్లెటిక్స్ ట్రాక్ ఈవెంట్స్‌లో బి. అనిత, గాయత్రి, యోగా, స్విమ్మింగ్ విభాగాల్లో జి. రాజమణి గోల్డ్ మెడల్స్ సాధించి సత్తా చాటారు.

రజత పథకాలు..

టేబుల్ టెన్నిస్ విభాగంలో ఎన్. రోహిణి మరియు సత్యమ్మ రజత పతకాలు సాధించారు. అథ్లెటిక్స్ ట్రాక్ ఈవెంట్స్‌లో జి. రాజమణి, బి. అనిత తమ ప్రతిభను కనబర్చి సిల్వర్ మెడల్స్ గెలుచుకోగా.. ఆర్మ్ రెస్లింగ్‌లో డి. శ్రీదేవి, యోగాలో వనజ, సత్యమ్మలు వెండి పతకాలను సొంతం చేసుకున్నారు.

**కాంస్య పథకాలు**

కబడ్డీ పోటీల్లో డి. మంజుల, టి. ప్రత్యూష, ఎం. మమత, పి. స్వర్ణలత, సాయి ప్రసన్న, వాణిశ్రీ, బి. గంగ, జి. స్వాతి, ఈ. రేణుక, కె. రాధిక, ఎస్. శిరీష, రాధికల బృందం కాంస్య పతకాన్ని కైవసం చేసుకుంది. టగ్ ఆఫ్ వార్ (తాడు లాగుట) విభాగంలో సిహెచ్. సంధ్యారాణి, పి. సౌందర్య, ఎం. రజిత, పి. మీన, ఎస్. శిరీష, కె. కవిత, ఎం. రేణుక, డి. శ్రీదేవి, వి. సునీత, బి. గంగలు బ్రాంజ్ మెడల్స్ సాధించారు. వీటితో పాటు టేబుల్ టెన్నిస్, యోగాలో రోహిణి, ఈ. సునీత, సత్యమ్మ, సువర్ణలు మరిన్ని పతకాలను సాధించారు. అథ్లెటిక్స్ ఫీల్డ్ ఈవెంట్స్ లో పి. శ్వేత, ఎ. గాయత్రిలు కాంస్య పతకాలు గెలుచుకున్నారు.

# సైబరాబాద్ లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

సైబరాబాద్ **మార్చి 07 నిజం న్యూస్:** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈరోజు సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా జీహెచ్ఎంసీ కమిషనర్ సృజన హాజరుకాగా, గౌరవ అతిథులుగా 'సేవ్' ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు విజయ్ రామ్, ప్రముఖ పోషకాహార నిపుణులు, మనస్తత్వవేత్త డాక్టర్ నిదా ఫాతిమా, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్, వివిధ విభాగాల డీసీపీలు, పోలీస్ అధికారులు, మినిస్టీరియల్ స్టాఫ్, జీహెచ్ఎంసీ అధికారులు, రైతులు మరియు వివిధ రంగాలకు చెందిన మహిళా ప్రతినిధులు పాల్గొన్నారు. 'గివ్ టూ గైన్' థీమ్ తో ఈ సంవత్సరం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకున్నారు. మహిళా శక్తిని గౌరవించడం, సమాజంలో వారి పాత్రను గుర్తించడం, ఆరోగ్యకరమైన జీవన విధానంపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం సాగింది. సమాజంలో సానుకూల మార్పులకు మహిళా సాధికారత ఎంతో కీలకమని ఈ సందర్భంగా వక్తలు పేర్కొన్నారు.

**లక్ష్యసాధనకు క్రమశిక్షణే మార్గం.. సీఎంసీ కమీషనర్ సృజన**

ఏ రంగంలోనైనా రాణించాలంటే క్రమశిక్షణ, స్పష్టమైన లక్ష్యం మరియు నిరంతర కృషి అవసరమని సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ శ్రీమతి సృజన అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. చిన్నప్పటి నుంచే సమాజానికి సేవ చేయాలనే తపన తనలో ఉండేదని, తన తండ్రి బాలరామయ్య గారి స్ఫూర్తితోనే సివిల్ సర్వీసెస్ వైపు అడుగులు వేసినట్లు పేర్కొన్నారు. హైదరాబాద్ విశ్వవిద్యాలయం నుండి పొలిటికల్ సైన్స్ లో మాస్టర్స్ పూర్తి చేసిన తాను, క్రమబద్ధమైన ప్రణాళికతో చదివి యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ పరీక్షలో దేశవ్యాప్తంగా 44వ ర్యాంక్ సాధించినట్లు వివరించారు. యువత తమపై తాము నమ్మకం ఉంచి, కష్టపడి చదివితే ఎలాంటి కఠినమైన లక్ష్యానైనా సులభంగా సాధించవచ్చని ఆమె ఈ సందర్భంగా సూచించారు.

**రసాయన రహిత సాగుతోనే ఆరోగ్యం..**

రసాయనాలపై ఆధారపడిన వ్యవసాయం వల్ల భూసారం దెబ్బతినడమే కాకుండా మానవ ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతోందని 'సేవ్' ఆర్గనైజేషన్ వ్యవస్థాపకుడు విజయ రామ్ అన్నారు. పాతకాలపు సహజ వ్యవసాయ పద్ధతులను అనుసరించడం ద్వారానే భూమిని కాపాడుకుంటూ ఆరోగ్యకరమైన ఆహారాన్ని పొందవచ్చని సూచించారు. ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త సుభాష్ పాలేకర్ రూపొందించిన సహజ సిద్ధమైన విధానాలను పాటిస్తే.. రైతులు అతి తక్కువ ఖర్చుతో నాణ్యమైన దిగుబడులు సాధించవచ్చని వివరించారు. ముఖ్యంగా కులాకర్ వంటి సంప్రదాయ బియ్యం రకాల్లో అధిక పోషక విలువలు ఉంటాయని, ఇవి శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని తెలిపారు. ప్రజలందరూ రసాయన రహిత ఆహారాన్ని తీసుకోవాలని, రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. కాగా, సహజ వ్యవసాయంపై ఆసక్తి ఉన్న రైతులకు, ప్రజలకు హైదరాబాద్‌లో ఏడాది పొడవునా ఉచిత శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ప్రకటించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ .. సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని కొనియాడారు. మహిళల ఆరోగ్యం, భద్రత, విద్య , ఆర్థిక స్వాలంబన కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా కలిసి పనిచేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. శారీరక, మానసిక సమతుల్యతతో సంపూర్ణ ఆరోగ్యం: డాక్టర్ నిదా ఫాతిమా ప్రముఖ పోషకాహార నిపుణులు, మనస్తత్వవేత్త డాక్టర్ నిదా ఫాతిమా మాట్లాడుతూ, ఆరోగ్యం అంటే కేవలం మనం తీసుకునే పోషకాహారం మాత్రమే కాదని, మానసిక ఆరోగ్యం కూడా అంతే ముఖ్యమని స్పష్టం చేశారు. మనం తీసుకునే ఆహారం కేవలం శారీరక శక్తికే కాకుండా, మన ఆలోచనలను మరియు ఒత్తిడిని నియంత్రించే మెదడు పనితీరును కూడా ప్రభావితం చేస్తుందని ఆమె వివరించారు. పోషక విలువలున్న ఆహారమే మానసిక ప్రశాంతతకు పునాది అని, ఆధునిక జీవనశైలిలో పెరుగుతున్న ఒత్తిడిని అధిగమించడానికి పోషణ, మనస్తత్వ శాస్త్రం రెండూ సమన్వయంతో ఉండాలని ఆమె పేర్కొన్నారు. ఫుడ్స్ అండ్ న్యూట్రిషన్‌లో పరిశోధనలు చేసిన డాక్టర్ నిదా, సామాన్యులకు సైతం అర్థమయ్యే రీతిలో ఆహారపు అలవాట్లపై అవగాహన పెంచుకోవడం ద్వారా దీర్ఘకాలిక వ్యాధులను ఎలా అడ్డుకోవచ్చో వివరించారు. ప్రస్తుతం తాను నిర్వహిస్తున్న 'చీఖీం న్యూట్రిషన్ అండ్ బియాండ్' సంస్థ ద్వారా ప్రజలకు, ముఖ్యంగా మహిళలకు ఆరోగ్యకరమైన జీవనశైలిని ఎలా అలవర్చుకోవాలో మార్గనిర్దేశం చేస్తున్నట్లు ఆమె తెలిపారు. చైల్డ్ అండ్ అడోలెసెంట్ సైకియాట్రిస్ట్ కన్సల్టెంట్ హరిణి మాట్లాడుతూ.. పిల్లలు కౌమారదశలో ఉన్నవారి మానసిక ఆరోగ్యం, వారి వికాసం కోసం తల్లిదండ్రులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు చేశారు.

కార్యక్రమం ముగింపులో, విధి నిర్వహణలో విశేష ప్రతిభ కనబరుస్తున్న మహిళా అధికారులను, సిబ్బందిని పారిశుధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు. ముఖ్యంగా నగర పరిశుభ్రత కోసం నిరంతరం శ్రమిస్తున్న మియాపూర్, పటాన్‌చెరు, నిజాంపేట్, మాదాపూర్ ప్రాంతాల మహిళా పారిశుధ్య కార్మికులను వేదికపై ప్రత్యేకంగా సన్మానించి, వారికి జ్ఞాపికలను అందజేశారు. ఈ వేడుకలో భాగంగా పలువురు నిపుణులు, కళాకారులు పాల్గొని కార్యక్రమాన్ని మరింత ఆసక్తికరంగా మార్చారు. ఏఎస్ఐ కె. వనజ ఆధ్వర్యంలో నిర్వహించిన యోగా కార్యక్రమం అందరినీ అలరించింది. అలాగే, శ్రీలత, శ్రీకృష్ణల గీతాలాపన కార్యక్రమానికి



ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

**మహిళా సాధికారతకు ప్రతిబింబం ఎక్స్ పో..**

సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఎక్స్ పో సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈ ప్రదర్శనలో మహిళలకు సంబంధించిన రకరకాల దుస్తులు, చేనేత వస్త్రాలు, అలంకరణ వస్తువులు మరియు పోషక విలువలున్న ఆహార పదార్థాల స్టాల్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పోలీసుల ఆరోగ్య సంరక్షణ కోసం తృణ ధాన్యాలు, ఆర్గానిక్ ఉత్పత్తులు, పోలీసు సిబ్బంది, వారి కుటుంబ సభ్యుల కోసం పలు రకాల గృహోపకరణాలను ఇక్కడ ఏర్పాటు చేశారు. ఈ ప్రదర్శన పట్ల పోలీస్ సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు మరియు సందర్శకులు విశేష ఆసక్తి కనబర్చారు.

**స్టాల్స్ బాగున్నాయి: నాగరాజు, ఏఆర్ పీసీ**

ఈరోజు ఏర్పాటు చేసిన స్టాల్స్ బాగున్నాయి. అన్ని రకాల వస్తువులు ఒకే వద్ద దొరుకుతున్నాయి. ముఖ్యంగా ఆర్గానిక్ ఉత్పత్తులు, చేనేత వస్త్రాలు నాకు నచ్చాయి.

**సౌందర్య, ఆర్ఎస్ఐ**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈరోజు సైబరాబాద్ సీపీ ఆఫీస్ పరేడ్ గ్రౌండ్లో ఏర్పాటు చేసిన స్టాల్స్ ఎంతగానో ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా మహిళలకు సంబంధించిన ఉత్పత్తులు, జ్యువెలరీ బాగున్నాయి. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ డీసీపీ ఎన్. కోటి రెడ్డి, శేరిలింగంపల్లి డీసీపీ సిహెచ్. శ్రీనివాస్, అడ్మిన్ డీసీపీ టి. అన్నపూర్ణ, క్రైమ్స్ డీసీపీ ముత్యం రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ డీసీపీ వై.వి.ఎస్. సుధీంద్ర, డబ్ల్యూ అండ్ సీఎస్‌డబ్ల్యూ డీసీపీ సృజన కరణం, సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్ డీసీపీ సంజీవ్, సైబర్ క్రైమ్స్ డీసీపీ సాయి మనోహర్, ట్రాఫిక్-× డీసీపీ రంజన్ రతన్ కుమార్, ట్రాఫిక్-×× డీసీపీ ఎస్. శేషాద్రిని రెడ్డి, ఏడీసీపీలు, పోలీస్ అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# ప్రజా సమస్యల పై సిపిఐ పోరాటం

-సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కె. యేసు రత్నం.

సిపిఐ నిరసన దీక్ష.

-సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్




కుత్బుల్లాపూర్ ప్రతినిధి, **మార్చి 07 నిజం న్యూస్:** జీహెచ్ఎంసీ నిజాంపేట్ సర్కిల్ పరిధిలో ప్రజా సమస్యల పై పోరాటం అనే నినాదంతో ప్రగతి నగర్ సర్కిల్ వద్ద సిపిఐ ఆధ్వర్యంలో నిరసన దీక్ష నిర్వహించడం జరిగింది. ఈ నిరసన దీక్షను పాలభిందెల శ్రీనివాస్, పొన్నకంటి దస్తగిరి తో సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు చేయించగా ముఖ్య అధితిగా రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కె. యేసు రత్నం హాజరైనారు. అనంతరం వారు మాట్లాడుతూ జీహెచ్ఎంసీ నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని ప్రజా సమస్యల పై సిపిఐ పోరాటం అనే నినాదంతో నిరసన దీక్ష నిర్వహించము అని తెలిపారు. నిజాంపేట్ సర్కిల్లో అంబీర్ చెరువు, తూర్క చెరువు, బైన్ చెరువు, పాపయ్య కుంట, కొత్త కుంట మొదలైన వాటిలో గుర్రపు డెక్కలు పెరగడం వల్ల వాటిని ఆసరా చేసుకొని దోమలు విపరీతంగా ప్రజల పై దాడి చేస్తున్నాయి అని గుర్తు చేశారు. కనుక ముందు గుర్రపు డెక్కలను తొలగించి తరువాత దోమలను నివారించాలి అని అన్నారు. అలాగే నిజాంపేట్ సర్కిల్ పరిధిలో రోడ్లు , డ్రైనేజ్ పెండింగ్ పనులు పూర్తి చేయకపోవడం చాలా బాధాకరం అని దాని వల్ల ప్రజలకు అసౌకర్యం కలుగుతుంది అని అన్నారు. కనుక వెంటనే రోడ్లు, డ్రైనేజ్ పనులు పూర్తి చేయాలి అని అన్నారు. బస్తీ దావఖానాలలో డాక్టర్లు, నర్సుల కొరత వల్ల నిరూపయోగముగా వున్నాయి అని వాటిని ప్రజలకు ఉపయోగపడే విధంగా చేయాలనీ వారు డిమాండ్ చేశారు. ఎండ కాలం వచ్చింది కనుక ప్రజలకు మంచి నీటి కొరత లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. తొంబై శాతం అక్షరాస్యత గల నిజాంపేట్ సర్కిల్లో గ్రంధాలయం లేకపోవడం చాలా బాధాకరం అని అన్నారు. గ్రామపంచాయితీగా ఉన్న నాటి నుండి ప్రతి సంవత్సరం ఇంటి పన్నులో గ్రంధాలయనికి పన్ను కట్టుకునే ప్రభుత్వాలు, అధికారులు ముక్కు పిండి పన్ను వసూలు చేశారు తప్ప గ్రంధాలయం కట్టాలని ఆలోచించలేదు అని గుర్తు చేశారు. కనుక వెంటనే గ్రంధాలయం ఏర్పాటు చేయాలనీ వారు డిమాండ్ చేశారు. అలాగే జీహెచ్ఎంసీ నిజాంపేట్ సర్కిల్ కార్యాలయం ఏర్పాటు చేయాలనీ, బాచుపల్లి మండల తహసీల్దార్ కార్యాలయనికి నలుగురు ప్రజల సమస్యలను చెప్పుకోవడానికి వెళ్తే కనీసం కూర్చోడానికి స్థలం లేక పాత బాచుపల్లి గ్రామపంచాయితీ కార్యాలయని వాడుతున్నారు. కనుక వెంటనే తహసీల్దార్ కార్యాలయం ఏర్పాటు చేయాలనీ వారు డిమాండ్ చేశారు. అలాగే నిజాంపేట్ సర్కిల్లో పని చేసే మున్సిపల్ కార్మికుల, చెత్త బండి నడిపే కార్మికుల, చిరు వ్యాపారుల సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలనీ వారు డిమాండ్ చేశారు. వెంటనే పై సమస్యలు పరిష్కారం చేయకపోతే నిజాంపేట్ సర్కిల్, రెవిన్యూ కార్యాలయాలు ముట్టడి చేస్తాము అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దళిత రత్న అవార్డు గ్రహీత మేకల. నాగేష్, సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు జీ.కృష్ణ, వి. శ్రీనివాస్,ఆశి. యాదయ్య, బ్రహ్మానందం, కేశవులు, ప్రకాష్ , నాగేష్, శివ, కృష్ణ, గంగన్న, పి. సింధూరి, పి. కవిత తదితరులు పాల్గొన్నారు.




# చోరీకి గురైన మొబైల్ ఫోన్ల రికవరీ... బాధితులకు 50 ఫోన్లు అప్పగింత

కుత్బుల్లాపూర్ ప్రతినిధి, **మార్చి 07 నిజం న్యూస్:** జపోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను సాంకేతికత సహాయంతో గుర్తించి బాధితులకు తిరిగి అందజేయడంలో జీడిమెట్ల పోలీసులు విజయవంతమయ్యారు. జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో పోగొట్టుకున్న 50 మొబైల్ ఫోన్లను సీఈఐఆర్ పోర్టల్ ద్వారా గుర్తించి శనివారం ఆయా యజమానులకు జీడిమెట్ల ఇన్‌స్పెక్టర్ గడ్డం మల్లేష్ స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం సెల్‌ఫోన్ ప్రతి ఒక్కరి జీవితంలో కీలక భాగమైందని, అందులో వ్యక్తిగత సమాచారం, ముఖ్యమైన జ్ఞాపకాలు ఉండటంతో ఫోన్ పోగొట్టుకున్నప్పుడు బాధితులు ఆందోళనకు గురవుతారని తెలిపారు. అందుకే జీడిమెట్ల పోలీస్ స్టేషన్ క్రైమ్ టీమ్ ప్రత్యేక దృష్టి సారించి పోగొట్టుకున్న సెల్ ఫోన్లను ట్రాక్ చేసి రికవరీ చేసినట్లు వివరించారు. ఎవరైనా తమ సెల్‌ఫోన్ పోగొట్టుకున్నట్లయితే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. దీంతో ఆ ఫోన్‌ను ఇతరులు దుర్వినియోగం చేయకుండా అడ్డుకోవడమే కాకుండా, సాంకేతికత సహాయంతో గుర్తించి తిరిగి బాధితులకు అందజేయడం సాధ్యమవుతుందని తెలిపారు. పోయిందనుకున్న తమ మొబైల్ ఫోన్లు తిరిగి పొందిన బాధితులు ఆనందం వ్యక్తం చేస్తూ జీడిమెట్ల పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

దళపతి విజయ్ నటిస్తున్న చిట్ట చివరి సినిమా జననాయగన్ సంక్రాంతి 2026 బరిలో దిగనుంది.



## స్టార్ హీరోల భారీ ఈవెంట్లకు అనుమతి లేదా?

దళపతి విజయ్ నటిస్తున్న చిట్ట చివరి సినిమా జననాయగన్ సంక్రాంతి 2026 బరిలో దిగనుంది. ఆ మేరకు నిర్మాతల నుంచి అధికారికంగా తేదీ ఖరారైన సంగతి తెలిసిందే. తాజాగా ఈ సినిమా ఆడియో రిలీజ్ వెన్యూ ఫైనల్ అయింది. అయితే అందరూ ఊహిస్తున్నట్టు ఇది ఏ చెన్నై లేదా మధురైలో జరుగుతున్న ఈవెంట్ కానేకాదు. దీనిని ఏకంగా దేశం దాటించారు. మలేషియాలో ఈ ఆడియో వేడుకను నిర్వహించనున్నట్టు ప్రకటించడం అందరినీ ఆశ్చర్యపరిచింది. %ూశ్రీంశీ =ఖుం% - అనుపమకు అలా అనడం నచ్చలేదా? అయితే విజయ్ కి ఈ పరిస్థితి రావడానికి కారణం గత పొలిటికల్ ఈవెంట్లో జరిగిన తొక్కిసలాట. దాని ఫలితంగా పదుల సంఖ్యలో అభిమానులు, కార్యకర్తలు మరణించడమే దీనికి కారణం. ఇలాంటి ప్రమాదాలు రిపీట్ కాకుండా తమిళనాడు ప్రభుత్వం దళపతి విజయ్ ఈవెంట్ లను ఇక్కడ స్థానికంగా నిర్వహించడానికి అభ్యంతరాలు చెబుతోంది. ఓవైపు జననాయగన్ సినిమాతో తన సినీకెరీర్ ని విడిచిపెట్టి పూర్తిగా రాజకీయాల్లో నిమగ్నమవ్వడానికి, తన టీవీకే (తమిళగ వెట్రి కజగం) పార్టీని బలోపేతం చేయడానికి విజయ్ పూనుకోనున్నాడు. అందుకే హెచ్.వినోద్ తెరకెక్కిస్తున్న జననాయగన్ రిలీజ్ ఎంతో ఎమోషన్ తో ముడిపడినది. ఈ వేదికపై విజయ్ పొలిటికల్ స్టంట్ పెద్ద ఎత్తున ఆవిష్కృతం కానుంది. వీడియో :మతి పోగొట్టే బికినీ బ్యూటీ ఈ ఏడాది డిసెంబర్ 27న మలేషియాలో ఆడియో విడుదల జరుగుతుందని చిత్ర నిర్మాతలు ప్రకటించగానే ఆ దేశంలో ఉన్న విజయ్ అభిమానులు ఎంతో ఎమోషనల్ అయ్యారు. చాలా మంది కన్నీటి పర్యంతం అయ్యారు. దాదాపు మూడేళ్ల తర్వాత మరోసారి ఆడియో ఈవెంట్ పేరుతో విజయ్ మలేషియాలో అడుగుపెడుతుండడం అక్కడి ఫ్యాన్స్ ని కన్నీళ్లు పెట్టించింది. దీనికి తోడు అతడి జీవితంలో చిట్టచివరి ఆడియో చిట్ట చివరి సినిమా కూడా ఇదే కావడంతో ఎమోషన్ పీక్స్ కి చేరుకుంది. మోస్ట్ అవైటెడ్ ఈవెంట్ కౌలాలంపూర్‌లోని బుకిట్ జలీల్ స్టేడియంలో అధికారికంగా జరగనుంది. స్టూడియోపై నింద.. వివరణ ఇచ్చిన సురేష్ ప్రొడక్షన్స్ చ%ూఅముూఖుఅవ% - జననాయగన్ ఆడియో లాంచ్ ఈవెంట్ అంటూ ఈపాటికే తమిళనాడు, మలేషియాలో సందడి పరాకాష్టకు చేరుకుంది.. అయితే ఈ ఈవెంట్ ని గ్రాండ్ సక్సెస్ చేసేందుకు విజయ్ అభిమానులు పెద్ద ఎత్తున ప్లాన్ చేస్తుండడం ఆసక్తిని కలిగిస్తోంది. భారతదేశంలో మరో హీరోకి మలేషియాలో ఈ రేంజు ఫాలోయింగ్ లేనేలేదని నిరూపించడానికి, అలాగే విదేశీ గడ్డపైనా అసాధారణ హీరోగా విజయ్ ని ఎలివేట్ చేయడానికి మలేషియా ఈవెంట్ వేదిక కానుంది. ఈ వారం ఓటీటీలో వచ్చిన సినిమాలు, సిరీస్‌లు ఇవే..! ఇక అధికార పక్షం నాయకులు విజయ్ ప్రతి యాక్టివిటీని అణచి వేసేందుకు కుయుక్తులు పన్నుతున్నందున, జననాయగన్ ఆడియోకి అనుమతి లభించడం అంత సులువు కాదు. అక్కడ అధికారులను బతిమాలుకోవడం కూడా విజయ్ బృందానికి ఆసక్తి లేదు. పైగా ఈవెంట్లో మునుపటి తొక్కిసలాట మరోసారి రిపీటైతే అది రాజకీయంగా మరింత పెద్ద సమస్యకు దారి తీయవచ్చని కూడా విజయ్ టీమ్ భావించినట్టు తెలిసింది. ఇక మలేషియాలో ఆడియో లంచ్ పై అంచనాను పెంచడానికి మేకర్స్ అందంగా రూపొందించిన వీడియో మాంటేజ్‌ను ఆవిష్కరించారు. ఇది ఫ్యాన్స్ లోకి వేగంగా దూసుకెళ్లింది. మాంటేజ్ విజయ్ పాపులర్ మూవీస్ నుంచి అతడి లుక్స్ అన్నిటినీ రివీల్ చేస్తుంది. ఖుషి, గిల్లి, సచ్చిన్, పోకిరి, వెట్టైకరన్, తుప్పాకి, థెరి, మెర్సల్, బిగిల్, మాస్టర్, లియో వరకు ప్రతి సినిమా నుంచి విజయ్ లుక్స్ ని రివీల్ చేస్తూ సాగిన మాంటేజ్ ఫ్యాన్స్ లో ఉత్కంఠను పెంచింది. ఈ వీడియోలో మలేషియా అభిమానులు విజయ్ తమకు ఎంత ఇష్టమో వ్యక్తిగత స్టోరీలు చెప్పడం కూడా ఆకట్టుకుంది. ఇక ఆడియో వేడుకలో దళపతి అభిమానుల ఎమోషన్ దృష్ట్యా, వారంతా వంద బకెట్ల కన్నీరు కార్చినా ఆశ్చర్యపోనవసరం లేదని ఇప్పటికే అంతా భావిస్తున్నారు. ఒక ఫ్యాన్ తాను చిన్నప్పటి నుంచి విజయ్‌ని ఎంతగా ప్రేమిస్తాడో గుర్తుచేసుకున్నాడు - అన్నను ఎవరు ఇష్టపడరు? అని అన్నాడు. మరొకరు ఆయనను జీవితాంతం స్ఫూర్తిదాయకంగా నిలుస్తాడని అభివర్ణించారు. ఒక యువతి తనకు కుటుంబం లేదని, విజయ్‌ను తన సోదరుడిగా భావిస్తానని వెల్లడించింది. తన కష్ట సమయాల్లో బయటపడటానికి సహాయం చేసిన దళపతి మాటలను ప్రశంసించింది. %-%జన నాయగన్%-%లో విజయ్ తో పాటు బాబీ డియోల్, పూజా హెగ్డే, మమిత బైజు, ప్రకాష్ రాజ్, గౌతమ్ వాసుదేవ్ మీనన్ తదితరులు నటించారు. కెవిఎన్ ప్రొడక్షన్స్ పతాకంపై వెంకట్ కె. నారాయణ నిర్మించారు. ఈ చిత్రం 9 జనవరి 2026న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. జన నాయగన్ దళపతి విజయ్ సినీప్రయాణంలో చివరి అధ్యాయం కానుంది. అందుకే ఆడియో ఈవెంట్ చాలా భావోద్వేగాలకు వేదిక కానుంది.

# అనుపమకు అలా అనడం నచ్చలేదా?





ఏ భాషలోనైనా నాయికల ప్రాధాన్యత విషయంలో ఈ లైనప్ కనిపిస్తుంది. అయితే నాయికల్ని ఇలా డివైడ్ చేయడంపై నటి అనుపమ పరమేశ్వరన్ కు నచ్చనట్లు కనిపిస్తోంది.

కథ, పాత్రలను బట్టి ఒక సినిమాకు ఒక్కోసారి నలుగురు హీరోయిన్లు కూడా మేకర్స్ ఎంపిక చేస్తుంటారు.ఎంత మంది భామలున్నా? పాత్రలకంటూ కొంత ప్రాధాన్యత ఉంటుంది. దాన్ని బేస్ చేసుకుని ఫస్ట్ లీడ్..సెకెండ్ లీడ్..థర్డ్ లీడ్ గా డివైడ్ అవుతుంటాయి. సినిమాలో ముఖ్య నాయిక ఒకరు హైలైట్ అవుతారు. ఆ పాత్ర ఆరంభం నుంచి ముగింపు వరకూ హీరోతో పాటు ట్రావెల్ అవుతుంది. ఏ భాషలోనైనా నాయికల ప్రాధాన్యత విషయంలో ఈ లైనప్ కనిపిస్తుంది. అయితే నాయికల్ని ఇలా డివైడ్ చేయడంపై నటి అనుపమ పరమేశ్వరన్ కు నచ్చనట్లు కనిపిస్తోంది. వీడియో : మతి పోగొట్టే బికినీ బ్యూటీ పాత్రలో బలమే కీలకం: ఫస్ట్ లీడ్..సెకెండ్ లీడ్ అంటూ పిలవడం తనకు ఎంత మాత్రం నచ్చలేదంది. ఈ మధ్య కాలంలో ఈ పదాలు ఎక్కువగా వినిపిస్తున్నాయంది. అవసరం లేని పదాలు అనవసరంగా వేస్తున్నారంది. %-% ప్రేమమ్ లో సాయిపల్లవి, మడోన్నా, నేను నటించాం. ముగ్గురు ఎవరి పాత్రలు వారు పోషించాం. మూడు కథకు సమానమైన పాత్రలే. వాటిలో ఫస్ట్ లీడ్..సెకెండ్ లీడ్ ఎలా సపరేట్ చేయగలరు? నిజంగా ముఖ్యమైంది పాత్రలో బలం మాత్రమే. పాత్రల నిడివి కి కూడా ప్రాధన్యత ఇవ్వాల్సిన పనిలేదని అభిప్రాయపడింది. మరి ఈ వ్యాఖ్యలపై మిగతా భామలు ఏమంటారో చూద్దాం. ఈ బ్యూటీ సౌత్ లో అన్ని భాషల్ని చుట్టేసింది. స్టూడియోపై నింద.. వివరణ ఇచ్చిన సురేష్ ప్రొడక్షన్స్ స్టార్ లీగ్ కి దూరంగానే కెరీర్: మాలీవుడ్ లో పరిచయమైన అమ్మడు అటుపై తమిళ్ లో లాంచ్ అయింది. అక్కడ నుంచి తెలుగు సినిమాలకు ప్రమోట్ అయింది. అనుపమ అందం, అభినయానికి పెద్ద హీరోయిన్ అవుతుందనుకున్నారంతా? కానీ కాలం కలిసి రాలేదు. స్టార్ లీగ్ లో చేరలేకపోయింది. కొన్ని చిత్రాల్లో హీరోయిన్ గా నటించగా? మరికొన్ని చిత్రాల్లో సెకెండ్ లీడ్స్ పోషించింది. అమ్మడి కెరీర్ మొత్తంగా చూస్తే సెకెండ్ లీడ్స్ ఎక్కువగా కనిపిస్తాయి. కొన్ని సినిమాల్లో కీలక పాత్రలు కూడా పోషించింది. ఓ రకంగా హీరోయిన్ గా రాని గుర్తింపు అమ్మడికి సెకెండ్ లీడ్స్ తీసుకొచ్చాయి. ఈ వారం ఓటీటీలో వచ్చిన సినిమాలు, సిరీస్‌లు ఇవే..! 2025లో ఆరు రిలీజ్ లతో: అవకాశాలు లేని సమయంలో? డిఫరెంట్ జానర్ చిత్రాలు అనుపమను ఆదుకున్నాయి. ఆరంభంలో గ్లామర్ పాత్రలకు నో చెప్పడంతో కెరీర్ పరంగా స్లో అయింది. కానీ ఆ విషయాన్ని కొన్నేళ్లకు గానీ గమనించలేకపోయింది. లక్కీగా అప్పటికి ఇండస్ట్రీలో ఉండటంతో సెకెండ్ ఛాన్స్ దక్కింది. ఈ ఏడాది ఇప్పటికే ఆరేడు సినిమాలతో ప్రేక్షకుల్ని అలరించింది. డ్రాగన్ కిష్కిందపురి బైసన్ లాంటి సినిమాలు మంచి విజయం సాధించాయి. జానకి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ లో అనుపమ పాత్రకు మంచి పేరొచ్చింది.


# మతి పోగొట్టే బికినీ బ్యూటీ

ప్రస్తుతం ఈమె చేతిలో రెండు మూడు సినిమాలు ఉన్నాయని, మరికొన్ని చర్చల దశలో ఉన్నట్లుగా ఆమె సన్నిహితులు, మీడియా వర్గాల వారు అంటూ ఉన్నారు.






నందమూరి కళ్యాణ్ రామ్ హీరోగా నటించిన 'విజయదశమి' సినిమాతో తెలుగు సినిమా ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ముద్దుగుమ్మ వేదిక. 2006లో తమిళ్ సినిమాలతో కెరీర్‌ను ఆరంభించిన ఈ అమ్మడు 2007లో తెలుగు సినిమాలో నటించింది. తెలుగులో ఈమె బాణం, దూరంగా దగ్గరగా సినిమాలతో పాటు పలు సినిమాల్లో నటించింది. కేవలం తెలుగు సినిమాల్లోనే కాకుండా ఈ అమ్మడు తమిళ్, మలయాళం, కన్నడం, హిందీ సినిమాల్లోనూ నటించింది. ఈ మధ్య కాలంలో తమిళ్, కన్నడ భాషల సినిమాలకు ఈమె పరిమితం అయింది. ఈ ఏడాది ఒక కన్నడం, ఒక తమిళ్ మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చి మెప్పించే ప్రయత్నం చేసింది. ప్రస్తుతం ఈమె చేతిలో రెండు మూడు సినిమాలు ఉన్నాయని, మరికొన్ని చర్చల దశలో ఉన్నట్లుగా ఆమె సన్నిహితులు, మీడియా వర్గాల వారు అంటూ ఉన్నారు. %ూశ్రీంశీ =ఖుం% - ప్రేమ ఎంత ఖరీదైనది.. ఫ్రీ కార్ గిఫ్ట్ విజయదశమి హీరోయిన్ వేదిక... ఇన్‌స్టాగ్రామ్‌లో నాలుగు మిలియన్‌ల కంటే ఎక్కువ మంది ఫాలోవర్స్‌ను కలిగి ఉన్న ఈ అమ్మడు సహజంగానే ఏ ఫోటో లేదా వీడియో షేర్ చేసినా వెంటనే వైరల్ అవుతూ ఉంటుంది. రెగ్యులర్‌గా అందమైన ఫోటోలను, వీడియోలను ఈ అమ్మడు షేర్ చేయడం మనం చూస్తూ ఉంటాం. ఆకట్టుకునే అందంతో పాటు, సన్నని నాజూకైన బాడీ ఈమె సొంతం అని అభిమానులు అంటూ ఉంటారు. అలాంటి అందమైన వేదిక రెగ్యులర్‌గా అందమైన ఫోటోలను షేర్ చేయడంతో ఎప్పటికప్పుడు వైరల్ అవుతూ వార్తల్లో నిలుస్తోంది. కమర్షియల్ బ్రేక్ లేకున్నా వేదిక తన అందంతో ఇండస్ట్రీలో కొనసాగుతోందని అనే వారు చాలా మంది ఉన్నారు. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఈమె అందమైన వీడియో వైరల్ అవుతోంది. ఇటీవల ఈమె బికినీ లో ఉన్న వీడియోను షేర్ చేసి గుండెజారి గల్లంతయ్యే విధంగా చేసింది. అనుపమకు అలా అనడం నచ్చలేదా? ఇన్‌స్టాగ్రామ్‌లో వేదిక బికినీ వీడియో... సాధారణంగానే వేదిక అందాల ఆరబోత చేస్తే చూపు తిప్పుకోలేం, అలాంటిది అందమైన ఈ అమ్మడు అంతకు మించి అన్నట్లుగా ఇలా అందాల ఆరబోత చేస్తూ, బికినీలో సర్‌ప్రైజ్ చేస్తే ఏమైనా ఉందా అని చాలా మంది నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. బ్లాక్ బికినీలో ఈ అమ్మడు సముద్రంపై చాలా అందంగా కనిపిస్తుంది. సాగర కన్య మాదిరిగా ఈ అమ్మడి యొక్క అందం ఆకట్టుకుంటుంది. స్వతహాగా అందమైన ఈ అమ్మడు ఈ వీడియోలో మరింత అందంగా ఉందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఆకట్టుకునే అందంతో పాటు, బికినీలో ఈమె మరింత అందంగా కనిపిస్తోందని అంటున్నారు. వేదిక ఇంత అందంగా ఉన్నప్పటికీ ఆఫర్లు దక్కించుకోలేక పోవడంకు కారణం ఏంటో అని తెలుగు ఫిల్మ్ ఆడియన్స్ ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. %ూశ్రీంశీ =ఖుం% - స్టూడియోపై నింద.. వివరణ ఇచ్చిన సురేష్ ప్రొడక్షన్స్ టాలీవుడ్‌లో మరిన్ని సినిమాలు ఇలాంటి అందమైన ఫోటోలు, వీడియోలను షేర్ చేసిన ప్రతి సారి నెటిజన్స్ ముఖ్యంగా తెలుగు ప్రేక్షకులు ఈమెను మరిన్ని తెలుగు సినిమాల్లో చూడాలి అనుకుంటున్నారు. స్టార్ హీరోలతో ఈమెకు నటించే అవకాశాలు దక్కక పోవడం వల్లే ఆశించిన స్థాయిలో ఈమె కెరీర్ ముందుకు సాగలేదు అనేది కొందరి అభిప్రాయం. మొత్తానికి వేదిక ఇండస్ట్రీలో ముందు ముందు అయినా మరిన్ని ఆఫర్లు అందుకోవాలని ఆమె అందాన్ని అభిమానించే వారు అంటున్నారు. ఇండస్ట్రీలో అడుగు పెట్టి దాదాపుగా రెండు దశాబ్దాలు కావస్తున్నా ఇంకా హీరోయిన్‌గా కొనసాగుతుంది అంటే కచ్చితంగా ఆమె అందం కారణం అనుకోవచ్చు. వయసు పెరిగినా కొద్ది మరింత అందంగా వేదిక కనిపిస్తుంది అనేందుకు ఈ బికినీ ఫోటోలు సాక్ష్యం అని మరికొందరు అంటున్నారు. మొత్తానికి వేదిక ఒక స్పెషల్ బ్యూటీ అని మరికొందరు తమ అభిమానంను చూపుతున్నారు.







## రాజు వెడ్స్ రాంబాయి.. ఓపెనింగ్స్ ఎలా ఉన్నాయంటే..

పూర్తిగా కొత్త నటీనటులు నటించిన ఈ చిత్రం, తొలి రోజునే సాలిడ్ ఎంట్రీ ఇచ్చి, ఇతర నోటెడ్ హీరోల సినిమాలకు గట్టి పోటీనిచ్చింది.




ఈ వారం థియేటర్లలో పోటీ మామూలుగా లేదు. చాలామంది నోటెడ్ హీరోల సినిమాలు లైన్ లో ఉన్నా, 'రాజు వెడ్స్ రాంబాయి' అనే చిన్న సినిమా మాత్రం సర్ప్రైజింగ్ ఓపెనింగ్స్ అందుకుని అందరి దృష్టిని ఆకర్షించింది. పూర్తిగా కొత్త నటీనటులు నటించిన ఈ చిత్రం, తొలి రోజునే సాలిడ్ ఎంట్రీ ఇచ్చి, ఇతర నోటెడ్ హీరోల సినిమాలకు గట్టి పోటీనిచ్చింది. ఈ చిన్న సినిమా ఓపెనింగ్స్ ఏకంగా 1.47 కోట్ల గ్రాస్ వసూలు చేయడం విశేషం. ఇది చిన్న సినిమాల కేటగిరీలో ఆశ్చర్యకరమైన నెంబర్ అని చెప్పాలి. కేవలం కలెక్షన్ మాత్రమే కాదు, సినిమాకి ఒక మంచి స్టార్ట్ ఇచ్చినట్లు అయింది. ఈ సక్సెస్ వెనుక మేకర్స్ ప్రమోషన్ అలాగే తీసుకున్న జాగ్రత్తలు కూడా చాలా హెల్ప్ అయ్యాయని అర్థమవుతోంది. ప్రేమ ఎంత ఖరీదైనది.. ఫ్రీ కార్ గిఫ్ట్ దర్శకుడు సాయిలు కంపాటి విసిరిన ఓపెన్ ఛాలెంజ్ బాగా వైరల్ అయిన విషయం తెలిసిందే. నెగెటివ్ టాక్ వస్తే అమీర్‌పేట్ సెంటర్‌లో అర్ధనగ్నంగా తిరుగుతానని ఆయన చేసిన సంచలన ప్రకటన, సినిమాకి కావాల్సినంత హైప్ క్రియేట్ చేసింది. ఈ బోల్డ్ స్టంట్ ద్వారానే ఈ సినిమాకు మీడియా బజ్ దొరికింది. ఈ విధంగా హైప్ క్రియేట్ చేయడంలో సాయిలు కంపాటి సక్సెస్ అయ్యారు. అలాగే తక్కువ టికెట్ ధరలు. ఈ వారం రిలీజ్ అయిన సినిమాల్లోకెల్లా దీని ధరలు చాలా తక్కువ. సింగిల్ స్క్రీన్లలో కేవలం 99, మల్టీప్లెక్స్‌లలో 105 రూపాయలకే టికెట్ ధరలు ఉండటంతో, ఆడియన్స్ ఇది ఒక వాల్యూ ఫర్ మనీ సినిమాగా భావించారు. ఈ స్మార్ట్ ప్రైసింగ్ వల్ల జనం టికెట్లు కొని థియేటర్లకు రావడానికి పెద్ద సానుకూల అంశంగా మారింది. చిన్న సినిమాకు వాల్యూమ్ ముఖ్యం కాబట్టి, ఈ నిర్ణయం అద్భుతంగా పనిచేసింది. అనుపమకు అలా అనడం నచ్చలేదా? ఈ సినిమా 2004లో ఖమ్మం వరంగల్ సరిహద్దుల్లో జరిగిన నిజ జీవిత ప్రేమకథ ఆధారంగా తెరకెక్కింది. కథలో ఉన్న ఎమోషనల్ డెప్త్ ఆడియన్స్ కు బాగా కనెక్ట్ అయ్యింది. క్లైమాక్స్‌లో వచ్చే షాకింగ్ ట్విస్ట్, ఉప్పెన సినిమా క్లైమాక్స్ మాదిరిగా గుండె గిల్లేలా ఉందని రివ్యూలు చెబుతున్నాయి. కంటెంట్ బలంగా ఉండటంతోనే ఈ ప్రమోషన్స్ వర్కవుట్ అయ్యాయి. అఖిల్ రాజ్ ఉద్దెమరి, తేజస్వీ రావు కొత్తవాళ్లైనా తమ పాత్రల్లో సమర్థవంతంగా నటించారు. ముఖ్యంగా చైతు జొన్నలగడ్డ పోషించిన విలన్ పాత్ర పెద్ద హైలైట్. ఈ క్యారెక్టర్ తన విలనిజంతో ఆడియన్స్‌ను బాగా టచ్ చేసింది. లిటిల్ హార్ట్స్ తో హిట్ కొట్టిన ఈటీవీ విన్ సంస్థ భాగస్వామ్యం కూడా ఈ సినిమాకు పెద్ద ప్లస్ అయింది. మొత్తానికి 'రాజు వెడ్స్ రాంబాయి'కి సాలిడ్ స్టార్ట్ అందించింది. ఇప్పుడు ఈ పాజిటివ్ మౌత్ టాక్ తో వీకెండ్ లో ఈ సినిమా ఇంకా ఎలాంటి కలెక్షన్స్ అందుకుంటుందో చూడాలి.

## 'ఎకో' సోషల్ మీడియా సౌండ్ బాగుందిగా..?



మలయాళంలో రిలీజైన ప్రతి సినిమాపై సినీ ప్రియుల స్పెషల్ ఫోకస్ ఉంటుంది. ముఖ్యంగా అక్కడ డిఫరెంట్ కాన్సెప్ట్ తో వచ్చే సినిమాలకు సెపరేట్ ఫ్యాన్ బేస్ ఉంటుంది. భాషతో సంబంధం లేకుండా మలయాళ సినిమాలను మెజారిటీ సినీ లవర్స్ ఇష్టపడతారు. అందుకే ఆ సినిమాలకు విపరీతమైన క్రేజ్ ఏర్పడుతుంది. మలయాళంలో ఒక సినిమా బాగుంది అంటే సోషల్ మీడియాలో ఆ మూవీపై స్పెషల్ డిస్కషన్ జరుగుతుంది. లేటెస్ట్ గా ఎకో అనే సినిమా గురించి సోషల్ మీడియాలో సౌండ్ వినపడుతుంది. ప్రేమ ఎంత ఖరీదైనది.. ఫ్రీ కార్ గిఫ్ట్ ఒక మంచి థ్రిల్లర్ ఎక్స్ పీరియన్స్.. దింజిత్ అయ్యథాన్ డైరెక్ట్ చేసిన ఎకో సినిమాలో సందీప్ ప్రదీప్, వినీత్, బిను పప్పు, బైనా నటించారు. మిస్టరీ థ్రిల్లర్ గా వచ్చిన ఈ సినిమా నిన్న శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ సినిమా చూసిన ఆడియన్స్ సర్ ప్రైజ్ అవుతున్నారు. ఒక మంచి థ్రిల్లర్ ఎక్స్ పీరియన్స్ ఇచ్చిన సినిమా ఇదంటూ సోషల్ మీడియాలో కామెంట్స్ చేస్తున్నారు. ఈ సినిమాతో పాటే పృథ్వీరాజ్ సుకుమారన్ నటించిన విలాయత్ బుద్ధ రిలీజైంది. సినిమాలో అతనొక స్మగ్లర్ గా నటించాడు. ఐతే ఈ సినిమా ట్రైలర్ చూసి చాలామంది పుష్పతో పోలుస్తూ కామెంట్ చేశారు. ఇక నిన్న రిలీజైన ఈ సినిమా ప్రేక్షకుల అంచనాలను అందుకోలేదు. ఐతే పోటీగా రిలీజైన ఎకో మాత్రం అంతటా పాజిటివ్ రివ్యూస్ తెచ్చుకుంది. అనుపమకు అలా అనడం నచ్చలేదా? విలాయత్ బుద్ధా మిస్ ఫైర్.. పృథ్వీరాజ్ సినిమాతో పోటీ పడి మరీ ఆయన మీద విజయం సాధించారు ఎకో మూవీ టీం. ఐతే కొన్నిసార్లు చిన్న సినిమాలు కూడా స్టార్ సినిమాల మీద సత్తా చాటుతుంటాయి. పృథ్వీరాజ్ చేసిన విలాయత్ బుద్ధా ప్రయత్నం మిస్ ఫైర్ అయినట్టే అని తెలుస్తుంది. మలయాళంతో పాటు తెలుగులో కూడా క్రేజీ ప్రాజెక్ట్ లు చేస్తున్నాడు పృథ్వీరాజ్ సుకుమారన్. ఇప్పటికే ప్రభాస్ సలార్ లో వరద రాజ మన్నార్ రోల్ లో మెప్పించిన ఆయన నెక్స్ట్ సూపర్ స్టార్ మహేష్ వారణాసిలో కుంభ రోల్ లో అదరగొట్టబోతున్నారు. ఎకో డైరెక్టర్ దింజిత్ అయ్యథాన్ తన ఫస్ట్ సినిమా అమ్మినిప్పిల్లా తో ఇంప్రెస్ చేశాడు. 2019లో ఫస్ట్ సినిమా చేసిన ఈ డైరెక్టర్ లాస్ట్ ఇయర్ కిష్కింద కాండం తో సూప హిట్ అందుకున్నాడు. థ్రిల్లర్ సినిమాలతో అతని స్ట్రెంత్ చూపిస్తున్న దింజిథ్ లేటెస్ట్ గా ఎకో సినిమాతో కూడా తన మార్క్ చూపించాడు. ముఖ్యంగా పృథ్వీరాజ్ సినిమాతో రిలీజ్ చేసి యునానిమస్ పాజిటివ్ టాక్ తెచ్చుకోవడం అంటే ప్రశంసించాల్సిన విషయమే.